# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 324, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -28 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## భారతీయులకు షాక్..
## భారీగా వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసిన అమెరికా




న్యూఢిల్లీ : భారత్ లోని అమెరికా దౌత్య కార్యాలయం భారతీయులకు షాకిచ్చింది. తాజాగా భారీ సంఖ్యలో వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసింది. అపాయింట్‌మెంట్ వ్యవస్థలో భారీ లోపాన్ని గుర్తించినట్లు దౌత్య కార్యాలయం వెల్లడించింది. ఈ కారణంగా ఏకంగా 2 వేల యూఎస్ వీసీ మిగతా..2లో

## ఏప్రిల్ 6న రామేశ్వరానికి ప్రధాని..
## కొత్త పంబన్ వంతెనను జాతికి అంకితం చేయనున్న మోదీ..



న్యూఢిల్లీ : పంబన్ కొత్త రైల్వే వంతెన త్వరలోనే అందుబాటులోకి రానున్నది. ఏప్రిల్ 6న రామనవమి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులో పర్యటిం చనున్నదారు. ఈ సందర్భంగా వంతెనను జాతికి అంకితం చేయనున్నారు. రైల్వే వంతెనను ప్రారంభించి రామేశ్వరం రామనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయను న్నారు. మిగతా..2లో

## బంగ్లాదేశ్ తో బంధాలు బలహీనపడిన వేళ...
## మహమ్మద్ యూనస్ కు మోదీ లేఖ



- నిన్న 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్న బంగ్లాదేశ్
- యూనస్ కు, బంగ్లా ప్రజలకు శు భాకాంక్షలు తెలిపిన మోదీ
- ఇరు దేశాల సంబంధాలను ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామన్న ప్రధాని

# ఓపి కోసం వస్తే ...బీపీ రావాల్సిందే...!




- ప్రాణం పోతున్న పట్టించుకోని వైద్యులు.......
- నరకం చూపిస్తున్న నర్సులు...
- రోగమా నీకు ఒక దండం........ రికమండేషన్ ఉందా మీకు వైద్యం అందుతుంది....
- పేదోడికి ఒక రోగం....పెద్దోడికి ఒక రోగం...
- వైద్యం ఒక బూటకం,...
- మానవత్వం చచ్చిపోతుంది....
- మనసున్న వాళ్లు మాయమైపోతున్నారు.......
- మానవత్వం లేని మానవ మృగాలు...........
- ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరు... జి .జి .హెచ్. ప్రాణం పోతున్న పట్టించుకోని వైద్యులు...?



గుంటూరు (జనం రిపోర్టర్): ఆంధ్ర రాష్ట్రంలో ప్రత్యేకించి గుంటూరు జిల్లాలో పేదోడికి రోగం వేస్తే మనకి ముందు గుర్తొచ్చేది ఒకే ఒక పేరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరు జి. జి. హెచ్. వైద్యశాలకే రోగం వస్తే వైద్యులే నిర్లక్ష్యం చేస్తే పేదోడికి వైద్యం అందని ద్రాక్ష లాగా ఉంటే ఒక్కొక్క వార్డులో ఒక్కొక్క దీన గాధా ఏ వార్డులో చూసిన బరితెగిస్తున్నటువంటి స్టాపు బెదిరిస్తున్న కొందరు వైద్యులు నర్సులు స్టాపు సెక్యూరిటీ గార్డ్స్ ఇలా ఇక్కడ పనిచేస్తున్నటువంటి అన్ని శాఖల వారు పేదలకు వైద్యం అందించాలని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కోట్లు ఖర్చుపెట్టి పేదల వైద్యం కోసం హాస్పటల్ అభివృద్ధి చేస్తుంటే ఎంతోమంది దాతలు పేదల కోసం సాయం చేస్తుంటే వైద్యం చేయాల్సిన హాస్పిటల్లో బెదిరింపులు చిదరింపులు వైద్యానికి కావలసిన సహాయాన్ని చేయకపోగా ముప్ప తిప్పలు పెడుతున్న వైద్య బృందం .... స్టాపు రోగాల భారీన పడిన కొందరు రోగంతో వచ్చిన వారికి అండగా ఉండవలసిన సహాయకులు సేవ చేయవలసిన వారు వారి మాటలతో ఇబ్బందులు పెట్టి కనికరం చూపించ లేని వారు రోగంతో వచ్చిన పేదలకు వైద్యం చేయించుకోవాలని వస్తే బిక్క మొఖం వేయాల్సిందే వైద్యుడిని దేవుడలా భావించి దండం పెట్టి బ్రతికించండని బ్రతిమాలుతున్న పేదరికం ఒకపక్క వైద్యం చేయించుకోలేక డబ్బులు లేక అంత పట్టని రోగాలతో హాస్పటల్ కోస్తే అవాక్కు అవ్వాల్సిందే ఓపి దగ్గర్నుంచి మొదలుకొని బీపీ వచ్చేవరకు

తిరగాల్సిందే నరకం చూపిస్తున్న అంతు చిక్కని సందేహాలు ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ ఉంటేనే ఓపి దానికి నెంబరు ..క్యూ లైన్ ఓ.పి కాగితం దగ్గర నుండి డాక్టర్ను కలవాలంటే అటెండర్ దగ్గర్నుంచి స్టాఫ్ నర్స్ వరకు పేదలని బెదిరించడం తెలియని వారికి సహాయం చేయవలసింది పోగొట్టి ముప్పతిప్పలు పెడుతున్న వైనం పరీక్షలు రక్త పరీక్షలు అంటూ ఇలా డాక్టర్ చేయి పెట్టేవరకు కొత్త రాగాలతో బయటికి రావాల్సిందే ఇదేం కర్మ అంటూ పేదల అగచాట్లు..... డబ్బున్న వాడికి ఒక లెక్క రాజకీయ నాయకులు ఉన్న వాళ్ళకి మరో లెక్క ....రికమండేషన్ ఉన్న వాళ్ళకి మరో లెక్క.... డాక్టర్ల కలవాలంటే చాలా ఈజీ...??? అదే అక్కడ పని చేస్తున్నటువంటి స్టాఫ్ ఎవరైనా సరే వారి బంధువులకు రోగం వస్తే క్షణాలలో డాక్టర్ చెంతకి వెంటనే పరీక్షలు అన్ని క్షణాల్లో జరిగిపోతాయి .....స్టాఫ్ వారికి మాత్రమే జరిగిపోతాయి... గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు గొప్ప విశిష్ట కలిగిన వైద్య బృందం పేరుగాంచిన డాక్టర్లు

వివరాలు 2లో..




మంచి మనసున్న నర్సులు 40 సంవత్సరాలుగా పైన ఎంతో మంది సేవ చేస్తున్నటువంటి సేవా దృక్పథం కలిగిన మానవత్వం చాటుతున్న మానవతా మూర్తులు పేదలను అక్కున చేర్చుకొని చేయి పట్టి రోగం నయం చేయాలని .. డాక్టర్ల ప్రయత్నం పల్లెటూరు నుంచి పట్నం దాకా అందర్నీ అక్కున చేర్చుకుంటున్న మనసున్న డాక్టర్లు కొందరైతే పట్టి పట్టనట్టుగా చస్తే చావని అన్నట్లుగా ఉంటున్న కొందరు రోజు చేస్తున్న పనిని సేవగా భావించకుండా వారికి నచ్చిన విధంగా టైం పాస్ చేస్తూ పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న కొందరు రోగాలకి కొత్త రోగాలు సృష్టిస్తున్న మనసులేని మనుషుల మధ్య రోగాలతో వస్తున్నటువంటి రోగుల కన్నీటి కథ...,???? సాయం చేస్తారని కొందరు ప్రాణం కాపాడతారని మరికొందరు ఎదురుచూస్తున్నటువంటి రోగంతో వచ్చినటువంటి బంధువులు సరైన సౌకర్యాలు లేక ప్రజాధనాన్ని వృధా చేస్తున్న కనీసం త్రాగటానికి నీరు లేక కూర్చోటానికి బల్లలు కూడా రోడ్లపైనే పడిగాపులు లోనకు వెళితే బెదిరింపులు దిక్కుతోచని పరిస్థితులలో రోగుల బంధువులు రోగాల పడిన వారి పరిస్థితి రోగాల బారిన పడిన వారికే కనీసం మంచాలు లేని పరిస్థితి స్ట్రక్చర్ల మీద రోగాలు ఉన్నవారిని వారి బంధువులే అన్ని వార్డులకు తిప్పి పరీక్షలు చేయించి డాక్టర్ దగ్గరికి తీసుకొచ్చేసరికి నరకం చూడాల్సిందే నరకం చూస్తున్నారు ప్రతి వార్డులో వార్డు బాయ్ లు ఆయమ్మలు ఉన్న స్టాఫ్ నర్స్ లు ఇలా ఎందరు ఉన్న పేషెంట్ కు మాత్రం పరీక్షలు చేయించుకోవాలంటే స్ట్రక్చర్ మీద బంధువులే తీసుకొని వెళ్ళి తీసుకురావాల్సిన పరిస్థితి ఉంటుంది



## తెలంగాణలో ఏప్రిల్ నుంచి అమల్లోకి భూ భారతి చట్టం: మంత్రి పొంగులేటి



- శాసనసభలో కీలక ప్రకటన చేసిన రెవెన్యూ మంత్రి పొంగులేటి
- ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామన్న మంత్రి
- విధివిధానాల కసరత్తు తుది దశకు చేరినట్లు వెల్లడి

హైదరాబాద్ : భూ భారతి చట్టం అమలుపై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు.

## సత్సంబంధాలు ఉండాలని రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. మేము అలాగే ఉన్నాం: కేటీఆర్



- కేంద్రంతో సఖ్యతతో ఉన్నప్పటికీ తెలంగాణకు ఏమీ రాలేదన్న కేటీఆర్
- తెలంగాణ బాగుండాలన్నదే తమ సంకల్పమన్న కేటీఆర్
- కేంద్ర బడ్జెట్‌లో జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని నిలదీత

హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తాము కూడా కేంద్రంతో మిగతా..2లో

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై జగన్ సంచలన వ్యాఖ్యలు!



పవన్‌కు హిందూ ధర్మంపై, ఆలయాల పరిరక్షణపైనా మాట్లాడే హక్కు లేదన్న జగన్

కాశినాయన క్షేత్రాన్ని కూల్చేస్తుంటే డిప్యూటీ సీఎంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఫైర్

ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతల నేపథ్యంలో జగన్ ఎక్స్ వేదికగా పోస్టు

## విడదల రజనికి ఏపీ హైకోర్టులో చుక్కెదురు



- విడదల రజనిపై అవినీతి ఆరోపణలు
- రూ.2.2 కోట్లు వసూలు చేశారంటూ ఏసీబీ కేసు
- ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టులో రజని పిటిషన్
- మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించిన హైకోర్టు

అమరావతి : వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజని ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గురువారం నాడు విచారణను వాయిదా వేసింది.

# 2027 డిసెంబరు పోలవరం ప్రాజెక్టు పూర్తి

### అధికారంలో ఉన్న ఐదేళ్లలో జగన్ ఒక్కరోజైనా పోలవరంలో కనిపించారా?: సీఎం చంద్రబాబు



2లో

- పోలవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు
- 2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందని ధీమా
- 2027 నవంబరు నాటికే నిర్వాసితులకు పునరావాసం పూర్తి చేస్తామని వెల్లడి
- జగన్ కారణంగానే పోలవరం ఆలస్యమైందని ఆరోపణ
- రూ.10 లక్షల పరిహారం ఇస్తానన్న జగన్ ఒక్క పైసా కూడా విదల్చలేదని విమర్శలు

అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. నిర్వాసితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలన్నది తమ లక్ష్యమని అన్నారు.

2019 ఎన్నికల్లోనూ టీడీపీ గెలిచి ఉంటే పోలవరం ఎప్పుడో పూర్తయి ఉండేదని అన్నారు. పనులు ఆలస్యం కావడంతో పోలవరం వ్యయం భారీగా పెరిగిపోయిందని వెల్లడించారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్కనాడైనా జగన్ పోలవరంలో కనిపించారా? అని చంద్రబాబు సూటిగా ప్రశ్నించారుచా. తాను సోమవారాన్ని పోలవరం వారంగా మార్చుకుని పనిచేశానని వివరించారు.



## 'సహకార్ ట్యాక్సీ'...
## ఊబర్, ఓలా, ర్యాపిడోలకు దీటుగా కేంద్రం నూతన విధానం

- పార్లమెంటులో ప్రకటన చేసిన అమిత్ షా
- డ్రైవర్లకే లాభాలు, కార్పొరేట్ సంస్థలకు వాటా ఇవ్వాల్సిన పనిలేదని వెల్లడి
- త్వరలోనే టూ వీలర్, ఆటో, ఫోర్-వీలర్ టాక్సీల నమోదు
- రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా సహకార్ టాక్సీ సేవలు అందుబాటులోకి!




వివరాలు 2లో..

న్యూఢిల్లీ : ప్రముఖ ట్యాక్సీ సేవల సంస్థలు ఓలా, ఊబర్, ర్యాపిడోలకు దీటుగా కేంద్ర ప్రభుత్వం కూడా ట్యాక్సీ సేవల రంగంలోకి అడుగుపెడుతోంది. ప్రైవేటు సంస్థలకు పోటీగా కేంద్ర ప్రభుత్వం 'సహకార్ టాక్సీ' పేరుతో కొత్త ట్యాక్సీ సేవలను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది.

## పాఠశాలల్లో 'వాటర్ బెల్'

### రోజుకు మూడుసార్లు వాటర్‌బెల్ అమలు చేయాలని పాఠశాల విద్య డైరెక్టర్ విజయ్ రామరాజు ఆదేశాలు జారీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో విద్యాశాఖ 'వాటర్ బెల్'ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం ఒంటిపూట బడులు జరుగు తున్నందున రోజుకు మూడుసార్లు వాటర్‌బెల్ అమలు చేయాలని పాఠశాల విద్య డైరెక్టర్ విజయ్ రామరాజు ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 10, 11, 12 గంటలకు బెల్ మోగించాలని సూచించారు.



వివరాలు 2లో..

## భారతీయులకు షాక్..
## భారీగా వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసిన అమెరికా

మొదటి పేజి తరువాయి

దరఖాస్తులను రద్దు చేసినట్లు ప్రకటించింది. మోసపూరిత కార్యకలాపాలతో సంబంధం ఉండటంతో వీటిని రద్దు చేసినట్లు తెలిపింది. ఈ అపాయింట్‌మెంట్లు అన్నీ 'బాట్స్' ద్వారా వచ్చినట్లు గుర్తించినట్లు పేర్కొంది. 'బాట్స్ చేసిన 2 వేల వీసా అపాయింట్‌మెంట్లను భారత్‌లోని కాన్సులర్ టీం రద్దు చేస్తోంది. మా షెడ్యూలింగ్ విధానాలను ప్రభావితం చేసే ఏజెంట్లు, ఫిక్సర్‌లను ఏమాత్రం సహించేది లేదు. ఈ అపాయింట్‌మెంట్లను రద్దు చేయడంతో పాటు.. ఆయా సంబంధిత ఖాతాలకు షెడ్యూలింగ్ అధికారాలను కూడా సస్పెండ్ చేస్తున్నాం' అని దౌత్య కార్యాలయం తన ఎక్స్ పోస్టులో పేర్కొంది. అమెరికాకు వ్యాపార, పర్యాటక, బీ1, బీ2, విద్యార్థి వీసాలకు అపాయింట్‌మెంట్ల కోసం సుదీర్ఘ సమయం వేచి ఉండాల్సిన వస్తుందన్న విషయం తెలిసిందే. వ్యక్తిగతంగా వీసా అప్లై చేసు కుంటే ఏండ్ల తరబడి వేచి చూడాల్సి ఉంటుంది. అయితే ఏజెంట్లను డబ్బు చెల్లిస్తే కేవలం నెల రోజుల్లోనే అపాయింట్‌మెంట్లు దొరుకుతాయి. ఇది చాలా కాలంగా జరుగుతున్నదే. ఏజెంట్లు కొన్నిరకాల ప్రత్యేకమైన బాట్స్‌ను ఉపయోగించి అపాయింట్‌మెంట్ స్లాట్లను బ్లాక్ చేస్తుంటారు. దీంతో వ్యక్తిగతంగా వీసాలకు అపాయింట్‌మెంట్లు చేసుకున్న వారు కూడా సుదీర్ఘ కాలం వేచి ఉండలేక ఏజెంట్లకు డబ్బులు చెల్లించి ఈ తరహాలో అపాయింట్‌మెంట్లు పొందుతుంటారు. దీని కోసం ఒక్కో వీసా దరఖాస్తుకి రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకూ ఏజెంట్లు వసూలు చేస్తుంటారు. కాగా, 2023-24 (అక్టోబర్ 2023 %-% సెప్టెంబర్ 2024) ఆర్థిక సంవత్సరంలో %ఖూ ఖీ%-1 విద్యార్థి వీసాల కోసం 6.79 లక్షల దరఖాస్తులు రాగా.. వాటిలో 2.79 లక్షలు (41 శాతం) తిరస్కరించబడ్డాయి. గతేడాది 6.99 లక్షల దరఖాస్తులు రాగా 36 శాతం తిరస్కరణకు గురయ్యాయి. ఇక 2014లో వీసాల తిరస్కరణ రేటు 15 శాతంగా ఉండేది. ఇప్పుడు అది దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఈ కారణంగా యూఎస్ యూనివర్సిటీల్లో చదువాలనుకునే విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపింది.

## ఏప్రిల్ 6న రామేశ్వరానికి ప్రధాని..
## కొత్త పంబన్ వంతెనను జాతికి అంకితం చేయనున్న మోదీ..

మొదటి పేజి తరువాయి

2.5 కిలోమీటర్ల పొడవైన ఈ పంబన్ వంతెన.. భారత ప్రధాన భూభాగంతో రామేశ్వరం దీవ్వాన్ని కలుపుతుంది. బ్రిటీష్ కాలంలో నిర్మించిన వంతెనపై రైలు ప్రయాణిం చేందుకు 25 నుంచి 30 నిమిషాల సమయం పట్టగా.. సరికొత్తగా నిర్మించిన వంతెనపై కేవలం ఐదు నిమిషాల్లోనే దూసుకెళ్లనున్నది. ఆసియాలోనే తొలిసారిగా వర్టికల్ లిఫ్ట్‌ను వంతెనను రైల్వేశాఖ నిర్మించింది. పాత పంబన్ బ్రిడ్జి స్థానంలో అందుబాటులోకి రానున్నది. పాత వంతెన 1914లో నిర్మించారు. ఈ వంతెన తుప్పుపట్టి శిథిలావస్థకు చేరడంతో 2022లో మూసివేశారు. రైలు వికాస్ నిగమ్ లిమిటెడ్ రూ.535 కోట్ల వ్యయంతో నిర్మించింది. గతేడాది నవంబర్‌లో రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే వంతెన పూర్తయ్యిందని.. త్వరలోనే అందుబాటులోకి రానుందంటూ సమాచారం అందించారు. 1914లో నిర్మించిన పంబన్ వంతెన 104 సంవత్సరాలు రామేశ్వరాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించిందని.. తుప్పుపట్టడం కారణంగా రాకపోకలు నిలిచిపోయాయన్నారు. దాని సమీపంలోనే కొత్త పంబన్ వంతెనను నిర్మించామన్నారు. వేగంతో పాటు సరికొత్త టెక్నాలజీని వినియోగించి వంతెనను నిర్మించామన్నారు. కొత్తగా నిర్మించిన వంతెనపై ట్రయల్స్ విజయవంతంగా పూర్తయ్యాయి. రైల్వే సేఫ్టీ కమిషనర్ వంతెనపై 75 కిలోమీటర్ల వేగంతో రైలు వెళ్లేందుకు అనుమతి ఇచ్చిందని ఆర్‌వీఎన్ఎల్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎన్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. కొత్త వంతెనకు తుప్పు సమస్య రాకుండా మూడు పొరల పాలీసిలోక్సేన్ పెయింట్ వేశారు. దాంతో దాదాపు 58 సంవత్సరాల వరకు తుప్పు ముప్పు ఉండదు. చిన్న చిన్న మరమ్మతులు చేస్తే వందేళ్ల వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. సముద్రంలో వేసిన దిమ్మెలకు ఇబ్బంది కలుగకుండా కేసింగ్ విధానంలో ఐరన్ చట్రాలతో కాంక్రీట్ వేశారు. వర్టికల్ లిఫ్ట్ బ్రిడ్జిలో ఒక బోల్టును వాడకపోడం విశేషం. వెల్డింగ్‌తోనే నే జోడించారు. వంతెన మొత్తాన్ని స్కాడా సెన్సర్లతో లింక్ చేయగా.. గంటకు 58 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తే స్కాడా సెన్సార్లు ఆటోమేటిక్‌గా వంతెనను మూసివేస్తాయి. మత్స్యకారుల పడవలు, నేవీ, పోర్టుల నుంచి వచ్చే ఓడలు వంతెనను దాటాల్సి వచ్చిన సమయంలో సిబ్బంది దిమ్మెల వద్ద ఏర్పాటు చేసిన గదుల్లోకి వెళ్లి రిమోట్ ద్వారా వంతెన లిఫ్ట్‌ని ఆపరేట్ చేస్తుంటారు.

## బంగ్లాదేశ్ తో బంధాలు బలహీనపడిన వేళ...
## మహమ్మద్ యూనస్ కు మోదీ లేఖ

న్యూఢిల్లీ : రాజకీయ అస్థిరతతో అట్టుడు కుతున్న బంగ్లాదేశ్ నిన్న 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంది. ఈ సందర్భంగా ఆ దేశ తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ కు భారత ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. బంగ్లాదేశ్ జాతీయ దినోత్సవం సందర్భంగా మీకు, బంగ్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని లేఖలో మోదీ పేర్కొన్నారు. ఈరోజు మన రెండు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది పడిన రోజు అని చెప్పారు. మన త్యాగాలు, ఉమ్మడి చరిత్రకు ఈరోజు నిదర్శనమని అన్నారు. బంగ్లా విముక్తి యుద్ధం ఇరు దేశాల సంబంధాలకు మార్గదర్శకంగా కొనసాగుతోందని చెప్పారు. ఇరు దేశాల ప్రయోజనాలు, ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని మన సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు భారత్ కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనల నేపథ్యంలో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి... భారత్ కు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్ లో ఆశ్రయం పొందుతున్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఆ దేశంలో హిందువులు, మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చింది. ఈ క్రమంలో ఇరు దేశాల మధ్య బంధాలు బలహీనపడ్డాయి. హసీనాను బంగ్లాదేశ్ కు అప్పగించాలని ఆ దేశం కోరినప్పటికీ భారత్ స్పందించలేదు. మరోవైపు భారత్-బంగ్లాదేశ్ మధ్య సత్సంబంధాలను కొనసాగించాలని ఇరు దేశాలు చెపుతూ వస్తున్నాయి. ఇటీవల మహమ్మద్ యూనస్ మాట్లాడుతూ... ఇరు దేశాల మధ్య సంబంధాలు బలంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇంకోవైపు ఏప్రిల్ 3, 4 తేదీల్లో థాయ్ లాండ్ లో 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' (బిమ్ స్టెక్) కూటమి సదస్సు జరగనుంది. ఈ సమావేశాల సందర్భంగా మోదీ, మహమ్మద్ యూనస్ ల మధ్య ద్వైపాక్షిక భేటీ జరుగుతుందనే వార్తలు వచ్చినప్పటికీ... వీరి మధ్య సమావేశం జరిగే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని భారత అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## సత్సంబంధాలు ఉండాలని రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. మేము అలాగే ఉన్నాం: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

సఖ్యతగానే ఉన్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయినప్పటికీ తెలంగాణకు ఏమీ రాలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా తెలంగాణ బాగుండాలన్నదే తమ సంకల్పమని, తెలంగాణకు మేలు జరగాలి, రాష్ట్ర ప్రజలు బాగుండాలని కేటీఆర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు.కాంగ్రెస్ నేతలు ప్రతి పనిలో గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారని, మరి కేంద్ర ప్రభుత్వం తీరుపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శాసనసభలో కేటీఆర్ మాట్లాడుతూ, పదవులు, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తించాలని వ్యాఖ్యానించారు. తెలంగాణ పథకాలను కేంద్రం అనుసరిస్తోందని కేటీఆర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదని విమర్శలు చేస్తున్నారని, తమకు వచ్చింది గుండు సున్నానే కావొచ్చు... మరి కేంద్ర బడ్జెట్‌లో గుండు సున్నా వస్తే ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని అన్నారు. కేంద్రంతో గట్టిగా మాట్లాడేందుకు తాము కూడా మద్దతిస్తామని అన్నారు. తెలంగాణలోని ప్రముఖ ఆలయాలకు కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. కుంభమేళాకు నిధులిచ్చిన కేంద్రం సమ్మక్క సారలమ్మ జాతరకు ఎందుకివ్వడం లేదని నిలదీశారు.

## 2027 డిసెంబరు పోలవరం ప్రాజెక్టు పూర్తి

మొదటి పేజి తరువాయి



2027 నవంబరు నాటికే ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం ఏర్పాటు పూర్తి చేయాలని భావిస్తున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదిలే ముందే పునరావాస చర్యలు పూర్తవుతాయని తెలిపారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాల్లో వేసిన ఘనత తమది అని చంద్రబాబు ఉద్ఘాటించారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.10 లక్షల పరిహారం ఇస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక పైసా కూడా విదల్చలేదని మండిపడ్డారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వరదలు వస్తే ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. ఎప్పుడో పూర్తి కావాల్సిన పోలవరం ప్రాజెక్టు జగన్ కారణంగానే ఆలస్యమైందని విమర్శించారు. 2019 ఎన్నికల్లోనూ టీడీపీ గెలిచి ఉంటే పోలవరం ఎప్పుడో పూర్తయి ఉండేదని అన్నారు. పనులు ఆలస్యం కావడంతో పోలవరం వ్యయం భారీగా పెరిగిపోయిందని వెల్లడించారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్కనాడైనా జగన్ పోలవరంలో కనిపించారా? అని చంద్రబాబు సూటిగా ప్రశ్నించారుచా. తాను సోమవారాన్ని పోలవరం వారంగా మార్చుకుని పనిచేశానని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి పోలవరం పనులపై దృష్టి సారించామని, వీలైనంత త్వరగా పరిహారం అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. కాగా, కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారని, దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట మంత్రులు నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, అధికారులు కూడా పాల్గొన్నారు.

# ఓపి కోసం వస్తే ...బీపీ రావాల్సిందే...!




మొదటి పేజి తరువాయి

వార్డుబాయలు పెత్తనం అంతా ఇంత కాదు నర్సులు గూడ చదువు రాని పల్లెటూరు నుంచి వచ్చే పేదలను సైతం ముప్పతిప్పలు



పెడుతున్నారు మానవత్వం చాటాల్సిన మనుషులుగా కాకుండా మానవత్వం మరిచి మూరు?లుగా వ్యవహరిస్తున్నటువంటి వైనం ఇంత పెద్ద హాస్పిటల్లో సూపర్నెంట్ పెద్ద డాక్టర్ టీం అన్ని రోగాలకు సరిపడా డాక్టర్లు ఎంతోమంది నర్సులు ఎంతోమంది ఆయాలు పనిచేయటానికి రూమ్ బాయ్స్ వందల మంది సెక్యూరిటీ ఇంత ఉన్న అందని ద్రాక్ష లాగా ఉన్నటువంటి వైద్యం సూపర్నెంట్ ఆర్ఎం ఇలా ఎంతోమంది పేరుగాంచిన పెద్దలు హాస్పటల్ అభివృద్ధి చేయాలని రోగాలకి రోగులకి ఇబ్బంది కలగకుండా చూడాలని చేసే ప్రయత్నంలో పేదలకు తప్పని తిప్పలు ఇప్పటికైనా ఇప్పటికైనా సూపర్నెంట్గా వ్యవవరిస్తున్నటువంటి పెద్దలు పేదలకు సరైన వైద్యం అందుతుందా లేదనేది ప్రతిరోజు విజిట్ చేయాలి అన్ని వార్డులలో కనీసం 10 నిమిషాలు సమయం కేటాయించి పేదోడికి అందవలసిన వైద్యాన్ని వార్డుల్లో పనిచేస్తున్న సిబ్బందిని సరైన మార్గంలో పెట్టి వారికి వైద్యం అందే విధంగా మీలో మరొక దేవుని చూసే విధంగా వారి ప్రాణాలు కాపాడాలని సమయానికి తగ్గట్టుగా వైద్య పరీక్షలు చేయించి వైద్యం అందేలాగా చూడాలని రోగాల బారిన పడిన వారి దీన మనసుతో కపటం లేని కన్నీళ్ళతో బ్రతికించు దేవుడా అంటూ డాక్టర్ వైపు చూస్తున్నటువంటి ఎంతో మంది దీనులు వారి చూపులు డాక్టర్ దయ చూపించాలని వారికి సక్రమమైన వైద్యం అందించాలని





ప్రాధేయపడుతున్నటువంటి రోగులు ప్రాణాలు కాపాడాలని కోరుకుంటున్న అటువంటి వారి బంధువులు కపటం లేని పేదమనసులు................. ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరు లో మంచి వైద్యం పేదలకు డాక్టర్లు చూసినటువంటి వైద్యం వైద్యం పట్ల పేదల పట్ల వారి వైద్యం పట్ల నిర్లక్ష్య వ్యవహరిస్తున్నటువంటి కొందరిని సస్పెండ్ చేయాలి అలాగే ఎంతోమంది వృధాగా ప్రజాధనాన్ని వృధా చేస్తూ జీతాలుగా తీసుకుంటున్నటువంటి ఖాళీగా తిరుగుతున్నటువంటి వారిని తొలగించాలి సెక్యూరిటీ ఆగడాలు తగ్గించాలి పనిచేస్తున్నట్టు నటిస్తున్నటువంటి వారిని సక్రమమైన మార్గంలో అన్న పెట్టాలి లేక విధుల నుంచి తొలగించాలి మానవత్వం కలిగి మనుషులుగా బ్రతకాలి ఆరోగ్యంగా జీవించేటటువంటి రోగాల బారిన పడిన ప్రతి రోగిని అక్కున చేర్చుకొని వారికి మంచి వైద్యం అందే విధంగా ప్రేమగా చూసుకునే మనస్తత్వం కలిగి విధంగా మానవత్వం చాటుకుంటున్నటువంటి మనుషులను ప్రేమను పంచే వారిని వారికి అన్ని విధాలుగా వైద్యం అందించే వారిని నియమించాలి

## తెలంగాణలో ఏప్రిల్ నుంచి అమల్లోకి భూ భారతి చట్టం: మంత్రి పొంగులేటి

మొదటి పేజి తరువాయి

దేశానికే ఆదర్శంగా నిలిచేలా ఏప్రిల్ నెలలో భూ భారతి చట్టాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు.శాసనసభలో రెవెన్యూ పద్దుపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిస్తూ.. రైతులకు కొత్త సమస్యలు తెచ్చిపెట్టిన ధరణిని తాము అధికారంలోకి వస్తే బంగాళాఖాతంలో కలుపుతామని తమ నాయకులు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీని నిలబెట్టుకునే దిశగా ధరణిని రద్దు చేసి, ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన భూ భారతి చట్టాన్ని ఏప్రిల్ నుంచి అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు.మూడు నెలల్లోనే విధివిధానాలు రూపొందించి చట్టాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు జరుగుతున్న కసరత్తు తుది దశకు చేరిందని ఆయన పేర్కొన్నారు. సచివాలయంలో కూర్చుని నిబంధనలు రూపొందించకుండా, విస్తృత స్థాయిలో అధికారులు, మేధావులు, అనుభవజ్ఞుల సలహాలు, సూచనలు తీసుకుని, అందరి అభిప్రాయాలను క్రోడీకరించి భూ భారతి చట్టాన్ని తయారు చేసిన విధంగానే విధివిధానాలు కూడా రూపొందించామని మంత్రి వివరించారు.

## విడదల రజనికి ఏపీ హైకోర్టులో చుక్కెదురు

మొదటి పేజి తరువాయి

అవినీతి ఆరోపణల కేసులో ఆమె ముందస్తు బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. కౌంటర్ దాఖలు చేయాలని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ను ఆదేశించి, తదుపరి విచారణను ఏప్రిల్ 2వ తేదీకి వాయిదా వేసింది. వివరాల్లోకి వెళితే, మాజీ మంత్రి విడదల రజని, సస్పెండ్ అయిన ఐపీఎస్ అధికారి పల్లె జాషువా, మరో ఇద్దరిపై ఏసీబీ ఈ వారం ప్రారంభంలో అవినీతి కేసు నమోదు చేసింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పల్నాడు జిల్లాలోని శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ యజమానుల నుంచి రూ. 2.2 కోట్లు వసూలు చేసినట్లు వీరిపై ఆరోపణలు ఉన్నాయి. అయితే మాజీ మంత్రి రజని ఈ ఆరోపణలను ఖండిస్తున్నారు. టీడీపీ నేతృత్వంలోని ప్రభుత్వం రాజకీయ కక్షతో వ్యవహరిస్తోందని అన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీని వీడిన ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు వ్యక్తిగత కక్షతోనే తనపై కేసు సృష్టించారని ఆమె ఆరోపించారు. ఈ కేసులో రజనిని ప్రధాన నిందితురాలిగా పేర్కొనగా, ఆ తర్వాత ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి (ఆర్వీఈవో)గా పనిచేసిన పల్లె జాషువా, రజని మరిది విడదల గోపి, ఆమె వ్యక్తిగత సహాయకుడు దొడ్డ రామకృష్ణలను నిందితులుగా చేర్చారు. వీరంతా అధికారాన్ని దుర్వినియోగం చేసి, నేరపూరిత చర్యలకు పాల్పడి బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారని అభియోగాలు మోపారు. స్టోన్ క్రషింగ్ కంపెనీ మేనేజింగ్ పార్టనర్ నల్లపనేని చలపతిరావు ఫిర్యాదు మేరకు... రజని ఇతర నిందితులతో కుమ్మక్కై రూ. 2 కోట్లు లంచం వసూలు చేశారని, జాషువా, గోపి క్కరుఒక్కొ మరో రూ. 10 లక్షలు చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. తమ కంపెనీ కార్యకలాపాలను కొనసాగించాలంటే తమకు రూ.5 కోట్లు ఇవ్వాలని రజని, జాషువా మొదట్లో డిమాండ్ చేశారని చలపతిరావు ఆరోపించారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ విచారణ జరిపి, 2024 డిసెంబర్ 3న రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు సమాచారం. ఈ నివేదిక ఆధారంగా ఏసీబీ అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లు 7, 7%ూ, ఖూజ%లోని సెక్షన్లు 384, 120%దీ% కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

## 'సహకార్ ట్యాక్సీ'... ఊబర్, ఓలా, ర్యాపిడోలకు దీటుగా కేంద్రం నూతన విధానం

మొదటి పేజి తరువాయి

ఇందులో భాగంగా బైక్, క్యాబ్ మరియు ఆటో సేవలను అందిస్తుంది. పెద్ద కార్పొరేషన్లతో లాభాలను పంచుకోవాల్సిన అవసరం లేకుండా, డ్రైవర్లు నేరుగా సంపాదించే ప్రత్యామ్నాయ రవాణా సేవను అందించడమే ఈ చర్య యొక్క ముఖ్య ఉద్దేశం. దేశవ్యాప్తంగా టూ-వీలర్ ట్యాక్సీలు, ఆటో-రిక్షాలు, ఫోర్-వీలర్ ట్యాక్సీలను సహకార్ ట్యాక్సీ వ్యవస్థ కింద నమోదు చేసుకోవడం జరుగుతుందని కేంద్ర హోం మంత్రి, సహకార శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటులో ఈ కార్యక్రమాన్ని ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'సహకార్ సే సమృద్ధి' అనేది కేవలం నినాదం కాదని, దీనిని సాకారం చేయడానికి సహకార మంత్రిత్వ శాఖ గత మూడున్నర సంవత్సరాలుగా రాత్రింబవళ్లు పనిచేసిందని షా అన్నారు. రాబోయే నెలల్లో సహకార్ ట్యాక్సీ సేవను ప్రారంభించనున్నట్లు షా పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీల మాదిరిగా కాకుండా, ప్రభుత్వం మద్దతుతో నడిచే సహకార్ ట్యాక్సీ సేవ ద్వారా వచ్చే ఆదాయం అంతా డ్రైవర్లకే చెందుతుందని, ఇది వారికి ఆర్థికంగా ఎక్కువ ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. సహకార్ సేవ ద్వారా వచ్చే లాభాలు ఏ పెద్ద పారిశ్రామికవేత్తకు వెళ్లవు, వాహనాల డ్రైవర్లకు మాత్రమే వెళతాయని అమిత్ షా స్పష్టం చేశారు. అదనంగా, దేశంలోని సహకార వ్యవస్థలో బీమా సేవలు అందించేందుకు ఒక సహకార బీమా కంపెనీ కూడా ఏర్పాటు చేస్తామని షా చెప్పారు. తక్కువ సమయంలోనే ఇది ప్రైవేట్ రంగంలోనే అతిపెద్ద బీమా కంపెనీగా అవతరిస్తుందని అన్నారు. ఈ కొత్త కార్యక్రమం ప్రయాణికులకు నమ్మకమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన రవాణా ఎంపికను అందించడంతో పాటు డ్రైవర్లకు సాధికారత అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అమిత్ షా వివరించారు. ఇలాంటి సహకార ట్యాక్సీ విధానమే 'యాత్రి సాథీ' పేరుతో పశ్చిమ బెంగాల్‌లో ఇప్పటికే నడుస్తోంది. ఇది మొదట్లో కోల్‌కతాలో మాత్రమే అందుబాటులో ఉండేది. ప్రస్తుతం సిలిగురి, అసన్సోల్ మరియు దుర్గాపూర్ వంటి నగరాలకు విస్తరించింది. యాత్రి సాథి శీఘ్ర బుకింగ్‌లు, స్థానిక భాషల మద్దతు, సరసమైన ఛార్జీలు మరియు రౌండ్-ది-క్లాక్ కస్టమర్ సహాయాన్ని అందిస్తూ ప్రయాణికులలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2022లో, కేరళ ప్రభుత్వం సొంతంగా ఆన్‌లైన్ ట్యాక్సీ సేవ 'కేరళ సవారి'ని ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. తక్కువ వినియోగం కారణంగా ఇది మూతపడినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సవరించిన ఛార్జీలు మరియు మెరుగైన సాఫ్ట్‌వేర్‌తో తిరిగి ప్రారంభించాలని యోచిస్తోంది.

## పాఠశాలల్లో 'వాటర్ బెల్'

మొదటి పేజి తరువాయి

అన్ని స్కూళ్లల్లోనూ ఈ వేళలు తప్పనిసరిగా పాటించాలని, తాగునీరు కూడా తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఉన్నత విద్య కరిక్యులమ్ సంస్కరణలకు కమిటీ

అమరావతి: రాష్ట్రంలోని డిగ్రీ, ఇంజనీరింగ్ విద్య కరిక్యులమ్‌లో సంస్కరణలు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కమిటీ నియమించింది. నూతన విద్యా విధానం (ఎన్ఈపీ) -2020కి అనుగుణంగా డిగ్రీ కోర్సుల్లో సిలబస్ మార్పులపై కృష్ణా యూనివర్సిటీ మాజీ ఉప కులపతి డాక్టర్ వెంకయ్య చైర్మన్‌గా 12 మంది యూనివర్సిటీ, డిగ్రీ కాలేజీల ప్రొఫెసర్లు సభ్యులుగా కమిటీ నియమించింది. ప్రత్యేక సభ్యులుగా బెంగళూరు ట్రిపుల్ ఐటీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ సదగోపన్, అమెరికాలోని నార్త్ కరోలినా యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ అశ్విని కె ఓలేటిని నియమించింది.అలాగే, ఇంజినీరింగ్ 3, 4 సంవత్సరాల కరిక్యులమ్ మార్పునకు తిరుపతి ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎన్ సత్యనారాయణ చైర్మన్‌గా 13 మంది ఇంజనీరింగ్ ప్రొఫెసర్లతో మరో కమిటీని నియమించింది. ఈ కమిటీలు మూడు వారాల్లో తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నాయి.

'ఆస్ట్రేలియాలో విస్తృత విద్యావకాశాలు'

భారతీయ విద్యార్థులకు విదేశీ విద్య కోణంలో ఆస్ట్రేలియాలో విస్తృత అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, రీసెర్చ్ ఆధారిత కోర్సుల ఫలితంగా వారిలో నైపుణ్యాలు పెరిగేందుకు అవకాశం ఉంటుందని.. దక్షిణ ఆస్ట్రేలియా ప్రీమియర్ (ప్రభుత్వ అధినేత) పీటర్ మలినౌస్కస్ తెలిపారు. అదే విధంగా వీసా నిబంధనలు కూడా కఠినంగా లేవని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన స్టడీ అడిలైడ్ సదస్సుకు ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ.. 'ఆస్ట్రేలియాలో ఆర్అండ్‌డీ, టెక్, సైన్స్, హాస్పిటాలిటీ, ఇంజనీరింగ్ విభాగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయి. భారత విద్యార్థులు కొత్త అంశాలను తెలుసుకునేందుకు ఎంతో ఆసక్తి చూపుతారు. ఇదే వారిని అన్ని రంగాల్లో ముందంజలో నిలుపుతోంది. దక్షిణ ఆస్ట్రేలియాలోని ఫ్లిండర్స్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ అడిలైడ్, యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియాలు టాప్ యూనివర్సిటీలుగా ఉన్నాయి. ఇక్కడ ప్రవేశాలు పొందిన వారికి మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్స్ కూడా లభిస్తాయి' అని తెలిపారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై జగన్ సంచలన వ్యాఖ్యలు!



అమరావతి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందూ ధర్మం పై, ఆలయాల పరి రక్షణ పైనా మాట్లాడే హక్కు లేదన్నారు. కాశి నాయన క్షేత్రాన్ని అధి కారులు కూల్చేస్తుంటే డిప్యూటీ సీఎంగా ఉండి కూడా ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఫైర్ అయ్యారు. ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతల నేపథ్యంలో ఈ మేరకు జగన్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. "దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి? ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు? కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా? అటవీ ప్రాంతంలో ఉన్న కాశినాయన క్షేత్రంలో నిర్మాణాల నిలిపివేత, వాటి తొలగింపుపై 2023 ఆగస్టు7న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చినా, ఆ క్షేత్ర పరిరక్షణకు మా ప్రభుత్వం నడుంబిగించిన మాట వాస్తవం కాదా? అదే నెల ఆగస్టు 18, 2023న అప్పటి కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ గారికి ముఖ్యమంత్రి హోదాలో నేనే స్వయంగా లేఖరాసి కాశినాయన క్షేత్రం ఉన్న 12.98 హెక్టార్ల భూమిని అటవీశాఖ నుంచి మినహాయించాలని, ఆ క్షేత్రానికి రిజర్వ్ చేయాలని, దీనికోసం ఎలాంటి పరిహారం కోరినా, ఎలాంటి ఆంక్షలను విధించినా తు.చ.తప్పక పాటిస్తామని లేఖలో చాలా స్పష్టంగా చెప్పాం. మా ప్రయత్నాలతో కేంద్రం తన చర్యలను నిలుపుదల చేసింది. మా ఐదేళ్ల పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఒక్క చర్యకూడా తీసుకోలేదు. ఆలయాలపట్ల, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణపట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం ఇది. మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల నుంచే ఇదే కాశినాయన క్షేత్రంలో ఏం జరిగిందో రాష్ట్రం అంతా చూస్తోంది. ఒక ప్రసిద్ధ క్షేత్రంపై బుల్డోజర్లు నడిపి కిరాతకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, కలెక్టర్ ఆదేశాలతో, ఆర్డీఓ పర్యవేక్షణలో కూల్చివేస్తూ వచ్చారు. సీఎం చంద్రబాబు గారి ఆదేశాలమేరకు, డిప్యూటీ సీఎం పర్యవేక్షణలో ఉన్న తన పర్యావరణ, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన కూల్చివేత ఉత్తర్వులతో హిందూ ధర్మంపైన, ఆధ్యాత్మిక క్షేత్రాలపైన అధికార అహంకారంతో దాడిచేశారు. ఇవిగో ఆధారాలు, ఏమిటీ మీ సమాధానం? తామే ఉత్తర్వులిచ్చి, తమ చేతులతోనే కాశినాయన క్షేత్రాన్ని కూల్చేసి, వాతలు పెట్టి, వెన్నపూసిన మాదిరిగా ఇప్పుడు మాటలు చెప్తున్నారు. వీళ్ల తీరే అంత? ఈ ప్రభుత్వం వచ్చాకే వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను దిగజారుస్తూ జరిగిన తిరుమల లడ్డూ దుష్ప్రచార వ్యవహారమైనా, టీటీడీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తొక్కిసలాటలో భక్తులు మరణించిన ఘటన విషయంలోనైనా, ఇప్పుడు కాశినాయన క్షేత్రంలో గుడి కూల్చివేతలైనా.. ఇలా ఏదైనా అంతే. ఆలయాలపై వివిధ రూపాల్లో దాడులు చేసేదీ వీళ్లే, అబ వీళ్లేద్ధాలను ప్రచారం చేసేదీ వీళ్లే, మళ్లీ ధర్మ పరిరక్షకులుగా తమనుతాము చిత్రీకరించుకునేది వీళ్లే. ఒకరు ఆదేశిస్తారు, మరొకరు పర్యవేక్షిస్తారు. సనాతన వాదిగా చెప్పుకుంటూ కాశీనాయన క్షేత్రంలో కూటమి ప్రభుత్వం చేసిన దారుణాలకు బాధ్యత వహించాల్సిన, అటవీశాఖను చూస్తున్న డిప్యూటీ సీఎం, తన శాఖ పరిధిలోనే జరిగిన ఈ కూల్చివేతలపై ఇప్పటివరకూ ఒక్క మాటకూడా మాట్లాడలేదు. ఇలాంటి వీరికి హిందూ ధర్మంపైన, ఆలయాల పరిరక్షణపైనా మాట్లాడే హక్కు ఉందా?" అని జగన్ ప్రశ్నించారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శుక్రవారం -28 -మార్చి-2025

# నార్పలలో ఆంధ్రప్రదేశ్ రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండలంలోని నార్పల రైతు సేవ కేంద్రంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి యు. ఉమామహేశ్వరమ్మ గురువారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది.ఈ తనిఖీలో భాగంగా నార్పల మండలంలో మొత్తం 12 రెవెన్యూ గ్రామాలకు గాను మొత్తం రైతుల సంఖ్య 11,300 మంది ఉండగా, ఇప్పటివరకు 3450 మంది రైతులు ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ కింద నమోదు చేసుకున్నారని తెలిపారు.మిగిలిన రైతులు కూడా ఆంధ్రప్రదేశ్ రైతు రిజిస్ట్రేషన్ లో నమోదు నమోదు చేసుకోవాలని రైతులని కోరారు. రైతులకు ఆంధ్రప్రదేశ్ రైతు రిజిస్ట్రేషన్ నంబరు వలన రాబోవు రోజులలో ప్రభుత్వంచే రాయితీలు పొందాలంటే ఈ నెంబర్ తప్పనిసరిగా ఉపయోగపడుతుందని తెలిపారు.రైతులకు ఆంధ్రప్రదేశ్ రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియ అవగాహనను తెలియజేసి వెంటనే వారి వివరాలను ఆంధ్రప్రదేశ్ రైతు రిజిస్ట్రేషన్ పోర్టల్ లో ఎంట్రీ చేపించే బాధ్యత మండల స్థాయి వ్యవసాయ అధికారులందరూ తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీలో స్థానిక మండల వ్యవసాయ అధికారి నార్పల సి. చిన్న వీరస్వామి , వ్యవసాయ విస్తరణ అధికారి రాము, రైతు సేవా కేంద్రము నార్పల 1 గ్రామ వ్యవసాయ అధికారి,అనూష మరియు రైతులు పాల్గొన్నారు.

# నార్పల లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన రాష్ట్ర సిపిఐ కార్యదర్శి బి. కేశవరెడ్డి



నార్పల, ( జనం రిపోర్టర్ ) : మండల పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పని పనులను గురువారం రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కేశవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో ఉపాధి హామీ పనిలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనిలో చేసిన 10 వారాల పనులకు ప్రభుత్వం వారు వేతనం ఇవ్వలేదని కూలీలు తెలియజేసారు. 2005 లో అప్పటి యూపీఏ కేంద్ర ప్రభుత్వం వామపక్ష పార్టీల సహకారంతో వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు దీర్ఘకాలిక ఆందోళన పోరాటాల ఫలితంగా గ్రామీణ పేద కష్టజీవులు పనులు లేక వలసలు,ఆకలిచావులు నివారించేందుకు సంవత్సరంలో 100 రోజులు పనులు గ్యారంటీ కల్పించే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేయబడి పథకంగా రూపొందించబడి అమలులోకి తీసుకురావడం జరిగిందని, గ్రామీణ పేదలకు ఓ వరంగా భావించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి గ్రామీణ పేదలలో మాలాంటి సంఘాలు విస్తృత ప్రచారం చేయడం జరిగిందని, ఫలితంగా ఈ పథకాన్ని ఉపయోగించుకొని పేదలు తమ జీవితాలలో కొంతమేరకు ఆర్థిక వెసులుబాటు కల్పించుకుంటున్నారని కేశవరెడ్డి తెలిపారు. ఈ చట్టం అమలులో గ్రామీణ పేదల సంఘాలు అప్రమత్తమై ఆచరణ సాధ్యం కాని నిబంధనలు, అరకొర బడ్జెట్ కేటాయింపులు, నీరుగార్చే విధానాలకు వ్యతిరేకంగా, చట్టం రక్షణకు నేటికీ పోరాడుతూనే ఉన్నామని, ఈ చట్టం పక్కాగా అమలు జరిగితేనే పేదలకు ఉపాధి, మరియు గ్రామీణాభివృద్ధి జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో సకాలంలో ఉపాధి హామీ పనులు చేపట్టి వలసలు ఆపాలని. గ్రామాలు వదలి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిన వారిని తిరిగి వారి గ్రామాలకు రప్పించి ఉపాధి పనులు ఇవ్వాలని,కష్టజీవికి పని కల్పించే హామీ ప్రకారం చట్టం స్ఫూర్తికి అనుగుణంగానే ఈ నిధులను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి లో ఇప్పటికి పనిచేసిన 10 వారాల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, వేతనాల చెల్లింపులు ఆలస్యం చేయరాదని,ఈ చట్టంలో యంత్రాలు, కాంట్రాక్టర్లకు ఏమాత్రం అవకాశం కల్పించరాదని ప్రభుత్వాన్ని కోరారు.నీరు నిలువచేసే (డగ్ వుట్ ఫారం ఫండ్స్) పనులే కాకుండా వ్యవసాయ భూములు అభివృద్ధికి 5 నుండి 10 ఎకరాలు లోపు కూడా ఇందులో చేర్చి కూలీలకు విస్తృతంగా పనులు కల్పించాలని, జాబ్ కార్డులో



వున్న ప్రతి వయోజనుడికి 200 రోజులు పని దినాలు కల్పించి, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజువారి కూలి 700/- రూపాయలు వచ్చేలా చూడాలని, కేంద్ర బడ్జెట్ లో ఉపాధి హామీకి 4 లక్షల 50 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.చట్టంలోని పొందుపరిచిన ఉపాధి కూలీలకు మెడికల్ కిట్లు, త్రాగునీరు,ఓ ఆర్ యస్ పాకెట్స్ ఇవ్వాలన, నీడ సౌకర్యానికి టెంట్లు, పనిముట్లు అందజేయాలని, ఉపాధి హామీలో పని చేసే క్షేత్రస్థాయి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వేసవిలో మార్చి, ఏప్రిల్, మే నెలలో ఉపాధి హామీ కూలీలకు, చేసిన కూలికి అదనంగా, 30% సమ్మర్ అలవెన్స్ ను తిరిగి పునరుద్ధరణకు చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రెండు పూటలా పని విధానం మరియు ముఖ ఆధారిత హాజరును తీసివేయాలని, ఉపాధి హామీ కూలీలు పనిచేసిన 15 రోజుల్లో కూలి వేతనాలను చెల్లించాలని,కూలీల సంఖ్య, పని దినాల సంఖ్యను బట్టి నిధులు బడ్జెట్లో వాస్తవ కేటాయింపులు చేసి విడుదల చేయాలని,ఉపాధి హామీలో ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల ఇన్సూరెన్స్, తీవ్రంగా గాయపడితే లక్ష రూపాయలు చెల్లించాలని,ఉపాధి హామీ నిధులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర మార్గాలకు,రంగాలకు మళ్ళించరాదని, ఉపాధి హామీ స్టేట్ లెవెల్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి అందులో వ్యవసాయ కార్మిక సంఘాల ప్రతినిధులను కూడా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ . పెద్దయ్య, గిరిజన సమైక్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం, మండల కార్యదర్శి, పెద్ద పెద్దయ్య, నార్పల సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్, చాపల,రామాంజనేయులు, సుధాకర్, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల నియోజకవర్గ ( జనం రిపోర్టర్ ) : పరిధిలోని పేదల క్యాంపు కార్యాలయంలో రూ.11,50,193 రూపాయల సి.యం.ఆర్.ఎఫ్. చెక్కులను బాధితులకు నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందజేయడం జరిగింది. ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా కల్పించడం ఎంతో సంతోషాన్నిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి బాధితులు అభినందనలతో పాటు ధన్యవాదాలు తెలియజేసారు.

# SC కమిషన్ చైర్మన్ పదవి మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వాలి.



పెదకాకాని దుగ్గిరాల ( జనం రిపోర్టర్ ) : ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ ...న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ డిమాండ్పెద్ద మాదిగ"నంటూనే మాదిగ జాతికి నమ్మక ద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని మాదిగ జాతి నిశితంగా పరిశీలిస్తూనే ఉందని ...ఎల్లకాలం ఇలాగే కొనసాగితే మాదిగజాతి తెలుగుదేశం పార్టీకి దూరం అయ్యే రోజు ఎంతో దూరంలో లేదని హెచ్చరిక ! పార్టీ ఏదైనా దశాబ్దాల పర్యంతం మాల సామాజిక వర్గానికే కమిషన్ చైర్మన్ పదవి కట్టబెట్టడం ఎంతవరకు సమంజసం ? అసలిది కమిషనా లేక మాల కమిషనా" ?!. .ఇంకెంత కాలం మాదిగలకు అన్యాయం చేస్తారు ?!కమిషన్ చైర్మన్ పదవి చేపట్టే అర్హత మాదిగలకు లేదా "?!చంద్రబాబును/ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించిన.నాగ రాజు మాదిగ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమీషన్ చైర్మన్ పదవి మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వాలని ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నేతృత్వంలోని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ చంద్రబాబు ముఖ్యమంత్రిత్వం లోని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దాల పర్యంతం పార్టీ ఏదైనా మాల సామాజిక వర్గానికే %ూజ% కమిషన్ చైర్మన్ పదవి కట్టబెట్టడం ఎంతవరకు న్యాయమో/ సమంజసమో పార్టీలు ఆలోచించాలని అన్నారు. మాల మహానాడు , సమతా సైనిక్ దళ్ లకు సంబంధించిన వ్యక్తులకు సదరు పదవిని కట్టబెట్టిన ప్రభుత్వాలు చారిత్రక ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో సుదీర్ఘకాలం మాదిగ జాతి ఆత్మ గౌరవం %ఎ% హక్కుల సాధనకు మరియు సర్వకుల సామాజిక సమస్యలపై గళం విప్పిన అవిశ్రాంత మరియు రాజీలేని బలమైన ఉద్యమాలను నడిపిన నాయకులను గుర్తించకపోవడం సదరు పదవిని ఇవ్వక పోవడం గర్హనీయం అన్నారు. తెలుగుదేశం పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు టీడీపీకి యావత్ మదిగజాతి అండగా నిలిచిందని చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని నిరంతర శ్రమించిందని ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడానికి / గెలవడానికి కృషి చేసిందన్నారు. చంద్రబాబు ఎంత ప్రయత్నించినా ఎన్ని పదవులు మాదిగల్ని కాదని మాలలకు ధారాదత్తం చేసినా టీడీపీకి నమ్మకమైనది %ఎ% స్థిరమైన ఓటుబ్యాంకు మాదిగలేనని చారిత్రక ఆధారాలు నిరూపించాయన్నారు. "పెద్ద మాదిగ" గా మాదిగలకు అన్ని విధాలా అండగా ఉంటానని మదిగజాతికి హామీ ఇచ్చారని ."పెద్ద మాదిగ అంటే జడ్జి కన్నా మిన్న" అని చరిత్ర చెబుతున్న నగ్న సత్యమని అన్నారు. జడ్జి/న్యాయమూర్తి వలె ప్రవర్తించి మాదిగజాతికి న్యాయం చేయడానికి పెద్ద మాదిగ చంద్రబాబు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో మరియు విభజిత ఆంధ్ర ప్రదేశ్ లో %ూజ ూ% సి కమిషన్ చైర్మన్ మరియు %ూజ% కమిషన్ చైర్మన్ పదవుల కేటాయింపుల్లో దశాబ్దాల పాటు ప్రభుత్వాలు / పార్టీలు ఏక పక్షంగా మాలల పక్షపాతులుగా నిర్హేతుకంగా ప్రవర్తించడం వలన మాదిగజాతికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. "%ూజ% కమిషన్ ఏమన్నా మాలల జాగీరా లేక కమి కమిషన్ చైర్మన్ పదవి చేపట్టడానికి మాదిగలు అర్హులు కారా లేక అసలిది %ూజ% కమిషనా మాల కమిషనా"అని చంద్రబాబును ప్రశ్నించారు. ఇప్పటికైనా "పెద్ద మాదిగ ముసుగు" లో ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు తీరని అన్యాయం చేస్తున్నారని నమ్మకంగా టీడీపీకి అండదండగా ఉన్నప్పటికీ నమ్మకద్రోహం జరుగుతున్నదని ఇంకా ఎంతకాలం టీడీపీ నమ్మక ద్రోహానికి మరియు కృతజ్ఞతా రాహిత్య వైఖరికి బలవ్వాలని ఇక టీడీపీని వీడక తప్పదని యావత్ మాదిగజాతి దృఢంగా భావిస్తున్న నేపథ్యంలో మళ్ళీ టీడీపీకి పూర్వ వైభవం తీసుకు రావడానికి మాదిగ సామాజిక వర్గానికే ఈసారి %ూజ% కమిషన్ చైర్మన్ పదవి కేటాయించి "పెద్ద మాదిగ తత్వానికి వన్నె తేవాలని" చంద్రబాబుకు విజ్ఞప్తి చేసారు.

# మహిళల పట్ల అఘయిత్యాలు పెరిగిపోతున్నాయి



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : మండలం నంబూరు గ్రామంలో మహిళా సమైక్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా మహిళా సమాఖ్య రెంటాల కుమారి పాల్గొని మాట్లాడుతూ మహిళల పట్ల అఘాయిత్యాలు నానాటికి పెరిగిపోతూన్నాయన్నారు మృగాలు చిన్నారులు ముసలి వాళ్లను కూడా వదలక ఆకృత్యాలకు పాల్పడుతున్నారన్నారు నేటి యువతులు మృగాళ్ల చేతికి చిక్కకుండా అప్రమత్తంగా ఉంది అరాచక శక్తులు ఎదురైన సో వెంటనే పోలీసు వారికి లేదా కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి తగు జాగ్రత్తలు తీసుకొని తనను తాను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు, కూటమి ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు స్థలాలు కేటాయించి గృహ నిర్మాణ వస్తువులు రేట్లు పెరిగినందున ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారులకు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు, కూటమి ప్రభుత్వం మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం చేసి, జీవో విడుదల చేసిందన్నారు ఆ జీవో ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పేదవాడి పక్షాన ఎర్ర జెండా పోరాడుతూనే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సుశీల గిరిజ కోటేశ్వరమ్మ మరియమ్మ యశోద పాపాయమ్మ కౌమారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నూకాలమ్మతల్లికి నూతన గరగలు బహుకరించి మొక్కులు తీర్చుకున్న స్థానిక భక్తులు



రాజవొమ్మంగి, మార్చి 27 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక సంత మార్కెట్ ఏరియాలో కొలువై ఉన్న కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ నూకాలమ్మ తల్లి ఆలయానికి గురువారం భక్తులు పోటెత్తారు కొత్త అమావాస్య,ఉగాది పర్వదినాలను పురస్కరించుకుని అమ్మవారికి గరగలు బహుకరించి మొక్కులు తీర్చుకున్నారు రాజవొమ్మంగి గ్రామానికి చెందిన పాపాని,అద్దేపల్లి, అడ్లబోయిన,చప్పా,ఓమ్మి,వెచ్చం తదితర ఇంటి పేర్లు కలిగిన కుటుంబాలకు చెందిన వారు అమ్మవారికి గరగలు బహుకరించి మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా గురువారం ఉదయం 8గం.లనుంచి గ్రామ పురవీధుల్లో గరగ నృత్యాలతో బాజా భజంత్రీలతో నూతన గరగలను ఊరేగిస్తూ సందడి గా అమ్మవారి ఆలయానికి చేరుకుని ఆలయ అర్చకులకు నూతన గరగలు అందజేసి మొక్కులు తీర్చుకున్నారు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ నెల 28 నుంచి 1వ తేదీ వరకు జాతర ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులైన సర్పంచ్ రమణి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు తదితరులు తెలియజేశారు కొత్త అమావాస్య రోజున అమ్మవారి దర్శనార్థం వచ్చే వేల భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవ రాత్రి సమయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం: ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ...



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట ( జనం రిపోర్టర్ ) : ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత తెలియజేశారు.జగ్గయ్యపేట పట్టణం, కోదాడ రోడ్ లో గల బి కన్వెన్షన్ హాల్ నందు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 509 మెగా సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో పాల్గొని సీసీ కెమెరాలు ప్రారంభించిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా 509 మెగా నేత్రాలు జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరిగింది.కామెంట్స్:-ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని,నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ ఉన్నత అధికారులు మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఏఐసిసి ముఖ్యమైన సమావేశానికి హాజరైన, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 27. ఏఐసీసీ పిలుపుమేరకు గురువారం ఢిల్లీలో జరిగిన ముఖ్యమైన సమావేశానికి హాజరై ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని, టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి, వినతి పత్రం అందజేసిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్.అనంతరం మీడియాను ఉద్దేశించి బొంతల రాజేష్ మాట్లాడుతూ,నేను గత 30 సంవత్సరాలుగా ఎన్ ఎస్ యు ఐ ,యూత్ కాంగ్రెస్ లో పనిచేసి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్లో మూడు పర్యాయలు కార్పోరేటర్ గా గెలిచి, రామగుండం మున్సిపల్



కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు తీసుకున్న తర్వాత, రామగుండం నియోజకవర్గంలో క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే కాక, గడిచిన 30సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ గెలవని రామగుండం ఎమ్మెల్యే సీటుతో పాటు, పెద్దపల్లి పార్లమెంట్ సీటును గెలవడం జరిగిందని,మా దశ దిశ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సహకారం ఎప్పటికి ఉంటుందనే విషయాన్ని గుర్తు చేస్తూ, నిజాయితీగా ఉంటూ, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే నాకు తెలంగాణ రాష్ట్రంలో ఏదైనా ఒక నామినేటెడ్ పదవి ఇప్పించి, కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపుతోపాటు, ప్రోత్సాహం తప్పక ఉంటుందనే విషయాన్ని పార్టీ శ్రేణులు గుర్తెరిగేలా చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానంనకు సవినయంగా విన్నవించుకుంటున్నానని అన్నారు.అదేవిధంగా మా రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధికి మారుపేరు మన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రతి ఒక్క కార్యకర్తకి వెన్ను దండుగా ఉండి, పార్టీలో పని చేసిన ప్రతి ఒక్కరిని గుర్తిస్తూ వారికి ప్రోత్సహిస్తున్నాడనే విషయాన్ని మరలా గుర్తుచేస్తున్నానని అన్నారు.వీరి వెంట కాంగ్రెస్ నాయకులు ఖలీల్ బేగ్ అహ్మద్ ఉన్నారు.

# కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్...



స్టేట్ బ్యూరో,హైదరాబాద్, ( జనం రిపోర్టర్ ) : కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్.. ఏ క్షణాన్నయినా ఏ కార్డయినా.. రద్దయే ప్రమాదం..! ఎఫ్1 వీసాదారుల కష్టాలు ఇలా ఉంటే.. ఉద్యోగం చేస్తూ వీసాలు తీసుకుని స్థిరపడ్డ తెలుగోళ్ల పరిస్థితి మరింత అగమ్యగోచరం. అమెరికాలో జారీ అయ్యే హెచ్1బీ వీసాల్లో 78 శాతం మనోళ్లవే. తర్వాత గ్రీన్‌కార్డు తెచ్చుకోడానికి దీన్ని ప్రధాన ఆధారంగా వాడుకుంటారు. ప్రస్తుతం 3 లక్షల 20 వేల మంది భారతీయులు హెచ్1బీ వీసాతో అమెరికాలో ఉంటున్నారు. కానీ.. ట్రంప్ సెకండ్ టర్మ్ స్టార్టయ్యాక వీళ్లక్కూడా సినిమా కష్టాలు స్టార్టయ్యాయి. ఉద్యోగాలకు భద్రతన్నదే కరువైపోయింది.ఇమ్మిగ్రేషన్ చట్టాలు కఠినతరం, ఊడుతున్న ఉద్యోగాలు, అక్రమ వలసదారుల ఏరివేత, ప్రత్యేక విమానాల్లో పంపివేత, అమెరికా సరిహద్దు గోడ దూకుతూ భారతీయుడి మృతి..! అగ్రరాజ్యంలో మనోళ్ల సినిమా కష్టాలపై ఇలా వరుసబెట్టి వస్తున్న వార్తలకు పరాకాష్ట ఏంటంటే.. అమెరికాలో అప్పుల బాధ తట్టుకోలేక, మానసిక ఒత్తిడి భరించలేక గుడివాడ విద్యార్థి ఆత్మహత్య. మనోళ్ల డాలర్ డ్రీమ్స్ బద్దలైపోతున్నాయనడానికి ఇంతకంటే లైవ్ ఎగ్జాంపుల్ ఇంకేం కావాలి? టౌన్ పక్కకెళ్లొద్దురా.. డౌనైపోతావురా అని నెత్తీనోరూ బాదుకున్నా ఎవ్వరి చెవికీ ఎక్కలేదు. ఏ బంగారు సామీ విన్న పాపాన పోలేదు. మెరికాలో డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనలో దూకుడు, స్పీడ్‌తో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఖర్చు తగ్గింపు పేరుతో అమెరికన్లను, మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ పేరుతో విదేశీయులను ఇబ్బంది పెడుతున్నాడు. అక్రమ వలసదారులను దేశం దాటిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం చేశారు. ఇక ఇప్పుడు వీసాల్లో కోత పెడుతున్నారు. తాజాగా విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనే కల చాలామంది విద్యార్థుల సొంతం. అందులోనూ అమెరికా వంటి అగ్రరాజ్యంలో చదువుకోవాలని ఆశపడేవారు ఎక్కువ. ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ లక్ష్యంతో అమెరికా బాట పడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా అమెరికా ప్రభుత్వం విద్యార్థి వీసాలు (%ఫ్-%1)పై కఠిన వైఖరి అవలంబిస్తూ వీసా జారీల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తోంది. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41% వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి, ఇది గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు రెట్టింపు.అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం, 2023%-%24లో 6.79 లక్షల %ఫ్-%1 వీసా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2.79 లక్షలు (41%) తిరస్కరించబడ్డాయి. 2022%-%23లో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షలు (36%) ఆమోదం పొందలేదు. దీనికి భిన్నంగా, 2013%-%14లో 7.69 లక్షల దరఖాస్తుల్లో 1.73 లక్షలు (23%) మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. ఈ గణాంకాలు వీసా తిరస్కరణ రేటు గత పదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగిందని స్పష్టం చేస్తున్నాయి.భారతీయ విద్యార్థుల విషయంలోనూ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 2024 తొలి 9 నెలల్లో %ఫ్-%1 వీసాల జారీ 38% తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. జనవరి నుంచి సెప్టెంబరు వరకు కేవలం 64 వేల మందికి వీసాలు మంజూరయ్యాయి, అంతకుముందు ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉంది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఇంతగా తగ్గడం ఇదే మొదటిసారి.1 వీసా అంటే ఏమిటి?ఇది నాన్%-%ఇమిగ్రెంట్ వీసా, అమెరికాలో ఫుల్-టైమ్ విద్య కోసం విదేశీ విద్యార్థులకు అనుమతినిస్తుంది. అమెరికా విద్యాసంస్థలు ఏటా రెండు సెమిస్టర్‌లలో (ఆగస్టు-డిసెంబర్, జనవరి-మే) ప్రవేశాలు కల్పిస్తాయి. భారతీయ విద్యార్థులు ఎక్కువగా ఆగస్టు సెమిస్టర్‌లో వెళ్తారు. అయితే, కఠిన వీసా విధానాలతో ఈ కలలు కల్లలవుతున్నాయి. ఈ తిరస్కరణల వెనుక అక్రమ వలసలను అరికట్టడం, వీసా నిబంధనలను కఠినతరం చేయడం వంటి కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో, విద్యార్థులు ఆర్థిక స్థిరత్వం, సరైన డాక్యుమెంటేషన్, చదువు తర్వాత స్వదేశం తిరిగి వెళ్లే హామీని స్పష్టంగా చూపించాల్సి వస్తోంది.అమెరికా టౌన్ మీద మోజు పెంచుకుని.. చదివితే అక్కడే చదవాలని ఉద్యోగం చేస్తే అక్కడే చెయ్యాలని అప్పుడు కన్న డాలర్ డ్రీమ్స్ ఇప్పుడు ఒక్కటొక్కటిగా బద్దలైపోతున్నాయి. ఎదర బతుకంతా చిందరబందరే అని జ్ఞానోదయాలయ్యాక నిద్ర మత్తు వదిలించుకుని కొద్దికొద్దిగా రియాలిటీలోకి వస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ చట్టాల్ని చించిపారేసి కొత్తకొత్త రూళ్ల కర్రతో బాదేస్తున్న ట్రంప్ ఐడియాలజీ మనోళ్ల ప్రాణాల మీదికొస్తోంది. అమెరికా ఆశల్లో తేలియాడిన లక్షలాదిమంది భారతీయులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. బెటర్ ఎడ్యుకేషన్, బెటర్ లివింగ్ కండిషన్లు, బెటర్ మనీ, బెటర్ ఆపర్చునిటీస్ కోసం మనోళ్లు ఆశగా చూసే దేశాలు యూకే, యూఎస్. ఆస్ట్రేలియా, కెనడా. ఏటా 13 లక్షల మంది భారతీయులు విదేశాలకు వెళ్తుంటే.. అందులో మన తెలుగువాళ్లే ఎక్కువ. ఆ తెలుగువాళ్లలో కూడా అమెరికా టూరేసేవాళ్లే ఎక్కువ. ఇప్పుడు అమెరికాలోనే వీళ్ల ఆశలన్నీ అడ్డం..

## అర్ధరాత్రి వేళ పెద్దపల్లి పట్టణం పరిసరాల్లో డ్రోన్ ద్వారా పోలీస్ కమీషనర్ ఆకస్మిక తనిఖీ....

రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 27. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం అర్ధరాత్రి పెద్దపల్లి లోని సాగర్ రోడ్డు ప్రాంతం లో పెద్దపల్లి పోలీస్ వారు నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ను, ఎల్లమ్మ చెరువు కట్ట ప్రాంతం, మున్సిపాల్ కాంప్లెక్స్ ఏరియా ప్రాంతాలను, పట్టణంలో ని ఏటీమ్ సెంటర్ లను ఆకస్మికంగా సందర్శించారు. అర్ధరాత్రి సమయంలో బయట తిరుగు తున్న వారిని ఆపి వారితో మాట్లాడడం జరిగింది. ప్రధానంగా శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యల్లో భాగంగా, స్థానిక పోలీసులు చేపడుతున్న పోలీస్ పెట్రోలింగ్ తోపాటు, రాత్రి సమయంలో అనుమానాస్పదంగా తిరిగే వారి గురించి, గంజాయి, మద్యం సేవించే తిరిగే ఆకతాయిల గురించి, ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద నుండి డ్రోన్ ద్వారా ఆ చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో ఎవరైనా ఉన్నారా అని పరిశీలించడం జరిగింది, ఎటిఎం సెంటర్ లను సందర్శించి అలారం సిస్టమ్, సిసి కెమెరాల పని తీరు, ఇతర భద్రత విషయాలపై సెక్యూరిటీ గార్డ్ తో మాట్లాడి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అదేవిదంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని బ్యాంకులలో అలారం సిస్టం, సీసీ కెమెరాలు పనితీరు, సెక్యూరిటీ గార్డ్స్, ఇతర భద్రత పరమైన ఏర్పాట్లు అని సరిగా ఉన్నాయా లేదా అనేది స్వయంగా వెళ్లి తనిఖీ చేసి, సంబందించిన అధికారులతో మాట్లాడి భద్రత చర్యలు సరిగా లేని బ్యాంకు లలో ఏర్పాటు చేసే విధంగా చూడాలని అధికారుల ను ఆదేశించడం జరిగింది. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మద్యం షాపులు, ఇతర వ్యాపార సంస్థలు పాటిస్తున్న సమయపాలనపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

## పాలకుర్తి గ్రామాన్ని సందర్శించి ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్న మనాలి ఠాకూర్....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 27. పాలకుర్తి గ్రామాన్ని సందర్శించిన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ గ్రామంలోని ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను పరిశీలించారు. అనంతరం, ఉపాధి హామీ కూలీలతో జరిగిన



సమావేశంలో, మనాలి ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ, ఎస్సీ బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేసిన ప్రత్యేక చర్యలను వారికి తెలియజేస్తూ , దేశంలోనే ఇతర రాష్ట్రాలు చేయని విధంగా బీసీ వర్గాలకు రిజర్వేషన్ పెంపు ద్వారా 42 శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని గొప్ప కార్యంగా అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని ధైర్యంగా తీసుకున్న నిర్ణయాలు బీసీ, ఎస్సీ వర్గాలకు అనూహ్యంగా లాభాలను అందిస్తున్నాయి . ఉద్యోగాలు, రాజకీయాల్లో ఈ వర్గాల ప్రాధాన్యత పెరగడం దేశవ్యాప్తంగా ఒక ఆదర్శంగా నిలుస్తుంది, అని మనాలి ఠాకూర్ అన్నారు. అనంతరం రైతు కూలీలకి మిఠాయిలు పంచుతూ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్శనలో గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మనాలి ఠాకూర్ తో తమ సమస్యలు, అభిప్రాయాలను పంచుకున్నారు.

## బండి రజినిని పరమార్శించిన మాజీ మంత్రి



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజిని కుమార్ మాతృమూర్తి బండి సారమ్మ ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వారితోసంగాల విక్టరీబాబు,శెంకర్,నరేష్, శ్యామ్, కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బ్రాహ్మణ కోడూరు వైస్ సర్పంచిగా ఓసూరి ఎన్నిక..



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు మండలం బ్రాహ్మణ కోడూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఉప సర్పంచ్ ఎన్నిక జరిగినది. ఉప సర్పంచ్ అభ్యర్థిగా 3వ వార్డు సభ్యుడు ఓసూరి నాగమల్లేశ్వరరావుఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల ఎంపీడీవో , ప్రొసైడింగ్ అధికారి జి చంద్రశేఖరరావు ప్రకటించారు. ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందజేసి ఉప సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఓసూరి నాగమల్లేశ్వరరావు సభ్యులతో పాటు గ్రామపంచాయతీ అధికారులు అభినందించారు.

## పారిసించు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు పి. నాగాంజనేయులు, గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ పురపాలక సంఘంలో శానిటరీ ఇన్స్పెక్టర్ పారిశుధ్య కార్మికుల పట్ల వివక్షత చూపుతూ వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. శానిటరీ సెక్రటరీలు కూడా మహిళా కార్మికులను ప్రలోభాలకు గురి చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. మహిళా కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న అధికారుల పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనారోగ్య కారణం చేత విధులకు హాజరుకాని కార్మికుల నుండి మత్సర సమయంలో మామూళ్లు వసూలు చేస్తున్నారని తెలిపారు. శానిటరీ సెక్రటరీలుగా విధులు నిర్వహిస్తున్న సురేంద్ర, మహేష్, రమాదేవి, కన్నా సాంబశివరావులపై విచారణ జరిపించాలని కోరారు. పని ప్రదేశాలలో అధికారులు వేధింపులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. వేధింపులకు పాల్పడుతున్న శానిటరీ మేస్త్రీలను తొలగించాలని కోరారు. కార్మికులకు మత్సర ఒకే చోట నిర్వహించాలని డిమాండ్ చేశారు. పట్టడానికి సరిపడా అదనపు కార్మికులను నియమించాలని కోరారు. శాశ్వత పారిశుద్ధ్య కార్మికులకు ఏరియర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పురపాలక




సంఘ కమిషనర్ సాంబశివరావు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, శివశంకర్, దుర్గా వేణు, పోతురాజు, రాజేశ్వరి, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు. ..

## పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాజీ సాహెబ్..





పొన్నూరు మార్చి 27 .జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం స్థానిక సివిల్ కోర్టు ఆవరణంలో ఎన్నికల అధికారి పిల్లి విజయ్ కుమార్ నేతృత్వంలో జరిగాయి. ఎన్నికల్లో అధ్యక్ష పోటీకిన్యాయవాదులు షేక్ బాజీ సాహెబ్, తుమాటి రమేష్ పోటీ చేశారు. జరిగిన అసోసియేషన్ ఎన్నికల పోలింగ్ నిర్వహించగా మొత్తం పోలైన ఓట్లు 52. న్యాయవాది షేక్ బాజీ సాహెబ్ కు పోలైన ఓట్లు 33.,తూమాటి రమేష్ కి పోలైన ఓట్లు18.చెల్లని ఓటు..01.మొత్తం15 ఓట్ల తేడాతో షేక్ బాజీ సాహెబ్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి పిల్లి విజయ్ కుమార్ ప్రకటించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బాజీ సాహెబ్ ను పలువురు న్యాయవాదులు ,న్యాయవాది గుమస్తాలు పూలమాలలతో సత్కరించి అభినందించారు. న్యాయవాదులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు బాజీ సాహెబ్ తెలిపారు.

## పేటేరు పంచాయతీ ఉపసర్పంచిగా కానిక చర్ల శ్రీదేవి ఏకగ్రీవం




రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : రేపల్లె నియోజకవర్గం లోని పేటేరు మేజర్ పంచాయతీ లో ఉప సర్పంచ్ ఎన్నిక గురువారం జరిగింద పేటేరు గ్రామపంచాయతీ అందు రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల ప్రకారం 27/03/2025 ఉదయం 11 గంటలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయినట్టు వంటి వి వి డి వి ప్రసాద్ బాబు, పి ఆర్ అండ్ ఆది, రేపల్లె ఆధ్వర్యం ఉప సర్పంచ్ ప్రక్రియ ఏకగ్రీవం జరిగినది. ఉప సర్పంచ్ గా శ్రీమతి కానికిచర్ల శ్రీదేవి .ఎన్నిక అవటం జరిగింది. అని ఎన్నికల అధికారి ప్రసాద్ బాబు తెలియజేశారు గతంలో పేటేరు పంచాయతీలు 14 వార్డులు ఉండగా వాటిలో 10 వార్డులు వైఎస్ఆర్సిపి పార్టీకి సానుభూతిపరులు గా ఉండగా నలుగురు వార్డు మెంబర్లు టిడిపికి సానుభూతిపరులుగా ఉన్నారు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారులు లోకి రావడంతో ఉపసర్పంచ్ ఎన్నికలకు 12 మంది సభ్యులు హాజరు కాగా టిడిపి సానుభూతిపరులైన కే శ్రీదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం గ్రామంలో చర్చనీయంగా మారింది

## కిర్రాబులో మడేరు వాగుపై ఆనకట్టు నిర్మించండి. జలవనరుల శాఖ మంత్రికి వినతి పత్రం అందజేత. ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి



రాజవొమ్మంగి,రంపచోడవరం మార్చి 27 జనం రిపోర్టర్: పోలవరం ప్రాజెక్టు పర్యటనలో భాగంగా గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సందర్శించారు ఈ నేపథ్యంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు ఆయన వెంట ఉన్న జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిసి జలవనరుల శాఖాల్లో ఉన్న ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు రాజవొమ్మంగి మండలంలోని కిర్రాబులో మడేరు వాగు ఏడాది పోడవునా ప్రవహిస్తుందని దీనిపై ఆనకట్టు నిర్మిస్తే వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని విజ్ఞప్తి చేశారు నియోజకవర్గంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు దరఖాస్తు రూపంలో వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు

## పార్టీ "ఎన్ ఆర్ ఐ కో- ఆర్డినేటర్ " గా ఆలూరు సాంబశివారెడ్డి నియామకం



సింగనమల ( జనం రిపోర్టర్ ) : వైసీపీ పార్టీ అధ్యబిక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ " ఎన్. ఆర్ ఐ కో-ఆర్డినేటర్" గా మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డిని నియమించడం జరిగింది. తనపై నమ్మకం ఉంచి నియమించినందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆలూరు సాంబశివరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారులి.పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు.

## : "బాపట్లకు అభివృద్ధి వర్షం సూర్యలంకకు బ్రాండ్ వెల్యూ తెచ్చిన వర్మ"

### సూర్యలంక అభివృద్ధికి చరిత్రలో చెరగని ముద్ర వేస్తున్న నరేంద్ర వర్మ



జనం రిపోర్టర్ బాపట్ల జిల్లా:- అసెంబ్లీలో అడుగు పెట్టిన తొలి సంవత్సరంలోనే తన ప్రాతినిధ్య విశిష్టతను చాటిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, స్థానిక అభివృద్ధిపై తన దృష్టిని నిలిపిన నేతగా గుర్తింపు పొందుతున్నారు. సూర్యలంక బీచ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించిన నాయకుడిగా నిలిచారు. స్వదేశీ దర్శన్ స్కీమ్ 2.0 క్రింద బీచ్ అభివృద్ధికి రూ. 97.52 కోట్ల నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదంస్వప్రయత్నంతో సమస్యలను ఎత్తిచూపి, పరిష్కార మార్గాలను ప్రతిపాదించే అభిగమంతో అసెంబ్లీలో చురుకుగా పాల్గొంటూ, ప్రజల ఆకాంక్షలకు వేదికగా మారారు. అభివృద్ధి పట్ల అంకితభావంతో కూడిన నాయకత్వం, భవిష్యత్ దృష్టితో ప్రణాళికలు రూపొందించడంలో వేగేశన నరేంద్ర వర్మ ఇప్పటికే తన ప్రత్యేక ముద్రవేశారు. వర్మ విజన్‌కు ప్రతిరూపంగా సూర్యలంక బీచ్ అభివృద్ధి అంశంపై అసెంబ్లీలో చేపట్టిన చర్చ, ఆ పై కేంద్రం నుంచి నిధుల సమీకరణకు అనుసరించిన చొరవ అన్నీ ప్రజల మనసు గెలుచుకుంటున్నాయి. నిస్వార్థంగా ప్రజల కోసం పోరాడే ప్రజాప్రతినిధిగా ఆయనను ప్రజలు గర్వంగా చూస్తున్నారు.

## గుమ్మేపల్లి లో స్వచ్ఛ సంకల్ప కళాజాత కార్యక్రమం



సింగనమల మండలం ( జనం రిపోర్టర్ ) : గుమ్మేపల్లి గ్రామపంచాయతీ గుమ్మేపల్లి గ్రామంలో స్వచ్ఛ సంకల్ప కళాజాత కార్యక్రమం సింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణ శ్రీ మరియు డిపిఓ నాగరాజు నాయుడులి ఆదేశానుసారం గుమ్మేపల్లి గ్రామ సర్పంచ్ దేగల లలితమ్మ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ కార్ నిర్వాహక కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గుమ్మేపల్లి గ్రామంలో కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కళాజాత కార్యక్రమంలో గ్రామంలో పరిశుభ్రత పాటించాలని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేపట్టాలని ప్రతి ఇంటి దగ్గర మొక్కలు నాటాలని ప్రతి ఇంటి దగ్గర పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలని తాగునీరు వృధా చేయకూడదని అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు కళాజాత ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి నాగరాజు తెలుగుదేశం నాయకులు దేగల శ్రీనివాసులు మాజీ



సర్పంచ్ నారాయణస్వామి ఓబుళపతి ఓబయ్య లక్ష్మన్న క్రిష్ణమూర్తి శివయ్య ఓబుళపతి మల్లికార్జున బాల్ రెడ్డి పారిశుద్ధ్య కార్మికులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పులసల నూతల గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించండి



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని పులసల నూతల గ్రామం లో నేటి సమస్య పైన బుధవారం గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి శ్యామలను కలిశారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, ఈ ఓ ఆర్ డి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరు, ఉప సర్పంచ్ తదితరులు గురువారం పులసల నూతల గ్రామాన్ని సందర్శించి త్రాగునీటికి సంబంధించిన పైపులైనులను పరిశీలించి, పండుగలను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల నీటి అవసరాలను తీర్చడానికి సత్వరమే నీటి సమస్య లేకుండా తాత్కాలిక పైపులైను పనులను చేపించడం గమనార్హం. శాశ్వత



ప్రాతిపదికన నీటి మోటారు మరియు పైపులైను పనులను పండుగల తర్వాత పూర్తి చేస్తామని ఈ ఓ ఆర్ డి శైలజా రాణి, పంచాయతీ కార్యదర్శి శ్యామల గ్రామస్తులకు తెలిపారు. అధికారులు తీసుకున్న నిర్ణయాలకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. నీటి సమస్య పరిష్కార పరిశీలనలో ఎంపీడీవో గంగావతి, ఈ ఓ ఆర్ డి శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీర్ జనార్ధన్, ఉప సర్పంచ్ శ్రీరాములు, ఆకుల విజయకుమార్ (బాబు), మండల ఇంజనీర్ రంజిత్, సచివాలయ సెక్రెటరీ చరణ్, మన్నీల శివయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంజాన్ తుఫాను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.




పొన్నూరు మార్చి 27.జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 27వ వార్డుకు చెందిన మొహిద్దీన్ జ్యూయలర్స్ ప్రొ.. షేక్ హుస్సేన్ గురువారం ఏర్పాటు చేసిన పేద ముస్లిం సోదరుల కొరకు రంజాన్ తోఫా సంగం డెయిరి చైర్మన్ , పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పంపిణీ చేశారు. చేతుల మీదగా పంపిణీ చేయించారు. గోధుమ పిండి, స్యేమియా, కందిపప్పు, పచ్చిశనగపప్పు, పంచదార, బెల్లం, పెద్ద ఉల్లిపాయలు, పలావు మసాలా దినేసలు, సగ్గు బియ్యం, నూనె, దుప్పటి కలిపి 11 రకాల వస్తువులను 250 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియెజిక వర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫైరోజ్ ఖాన్, పొన్నూరు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వేంకటేశ్వర రావు ,పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబు రావు, యమ్.డి గౌస్, యమ్. డి రహంతుల్లా,షేక్ సీలార్ బాషా,షేక్ బాబ్జి,షేక్ బక్షి,టి. లక్ష్మీనారాయణ చౌదరి, షేక్ కరిముల్లా బాజి, పిన్నమనేని కోటేశ్వరరావు అర్ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..

## 29న. పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యుల పర్యటన...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 27. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఈనెల 29న. పెద్దపెల్లి జిల్లాలో పర్యటించనుంది, ప్రభుత్వ అధికారులు, వివిధ పరిశ్రమల అధికారులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఎస్సీ ఎస్టీలకు సంక్షేమ పథకాలు ఎస్సీ ఎస్టీలు ఉద్యోగులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించే దిశగా ఈనెల29న. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి రానున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా కేంద్రం కు వచ్చే అవకాశం ఉంది, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాష్ట్ర కమిషన్ సభ్యులు, కొంకటి లక్ష్మీనారాయణ, రేణిగుంట్ల ప్రవీణ్, కుసురం నీలాదేవి, రాంబాబు నాయక్, జిల్లా శంకర్, తో పాటు డైరెక్టర్ ఉన్నత అధికారులు పర్యటిస్తున్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు ప్రజలు మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకునే అవకాశం ఉంది. జిల్లాలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ఎస్సీ ఎస్టీలు ఈ సమీక్షా సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యుల దృష్టికి తీసుకు వెళ్తే సమీక్ష సమావేశంలో పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో ఎలాంటి పురోగతి లేనివారు భూ సమస్య, రుణాల సమస్య ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు సభ్యుల దృష్టికి తీసుకువెళ్తే సమీక్ష సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ ఎస్టీ దళిత అంబేద్కర్ యువజన సంఘాలను కోరుతున్నాం ఆనిఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, పెద్దపల్లి గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ బొంకూరి మధు, యాసర్ల రాజకుమార్ (తిమోతి),భూక్య సాయిరాం నాయక్, సూర వెంకటేశం కోరారు.



## అంతర్జాతీయ స్థాయిలో వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా ఆలూరు సాంబశివారెడ్డి



(జనం రిపోర్టర్) : జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ఎన్.ఆర్.ఐ హృదయాల్లో నిలిపేందుకు కృషి చేస్తాఎన్. ఆర్. ఐ విభాగ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డివైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్.ఆర్.ఐ హృదయాల్లో నిలిపేందుకు కృషి చేస్తానని ఎన్.ఆర్.ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఎన్.ఆర్.ఐ విభాగ కోఆర్డినేటర్ గా తనను నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన నిర్వర్తించే ప్రధాన లక్ష్యాల పట్ల ప్రెస్ నోట్ ను విడుదల చేశారు.పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి తనకు అప్పగించిన బాధ్యత ఎంతో గౌరవంగా, పెద్ద బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్ .ఆర్.ఐ వైఎస్ఆర్సిపి అభిమానులందరిని ఒకే వేదిక పైకి తీసుకొచ్చే అవకాశం తనకు దక్కిందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పాలనకు అంతర్జాతీయంగా గొప్ప మద్దతు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందేన్నారు. ఇప్పుడు ఆ మద్దతును మరింత సమర్థవంతంగా సమన్వయం చేయడం ఎన్. ఆర్. ఐ లతో పార్టీకి సుస్థిరమైన సంబంధాన్ని ఏర్పరచడం ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.విదేశాల్లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో చక్కటి సమన్వయం కల్పించడం, డిజిటల్ ప్రచారం కార్యక్రమాల ద్వారా పార్టీ అభిప్రాయాన్ని గ్లోబల్ డైస్పోరా వరకు తీసుకెళ్లడం, ప్రతి దేశంలో నమ్మకమైన ఎన్ఆర్ఐ చాప్టర్లు ఏర్పాటు చేసి కార్యకర్తలకు స్పష్టమైన మార్గ నిర్దేశనం కల్పించడం, పార్టీ పాలనలో అమలు చేసిన జనహితమైన సంక్షేమ పథకాలపై ఎన్.ఆర్.ఐ.ల నుంచి అభిప్రాయాలను సూచనలను సేకరించడం, జాతీయ అంతర్జాతీయ వేదికలపై వైయస్సార్సీపీ నాయకత్వాన్ని ప్రతిబింబించేలా ఎన్.ఆర్.ఐ లను భాగస్వాములుగా మారుస్తూ వ్యవస్థీకృతంగా ముందుకు తీసుకెళ్లడం వంటి ప్రధాన లక్ష్యాలుగా తన బాధ్యత సాగుతుందన్నారు.బాధ్యతలు న్యాయంగా నిబద్ధతతో నిర్వర్తిస్తూ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రపంచవ్యాప్తంగా ఎన్.ఆర్.ఐ ల హృదయాల్లో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి అభిమాని ఈ ప్రయాణంలో నాకు తోడుగా ఉండాలని ఆశిస్తున్నానని ఆలూరు సాంబ శివారెడ్డి తెలిపారు.

# కిట్స్ వరంగల్ లో మోడల్ యునైటెడ్ నేషన్స్ 2025:కిట్స్-మన్ 7. గొప్పగా అంతర్జాతీయ స్థాయి లో ప్రారంభోత్సవం



హసన్ పర్తి మండలం జనం రిపోర్టర్:కిట్స్ వరంగల్ లో లిటరరీ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ఎస్ కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ వరంగల్ కిట్స్‌డబ్ల్యు చేనిర్వహించబడుతున్న మోడల్ యునైటెడ్ నేషన్స్ 7.%ా% కిట్స్-మన్ 2025 ఐక్యరాజ్యసమితి యొక్క మూడు రోజుల అకడమిక్ సిమ్యులేషన్, ఇక్కడ విద్యార్థులు వివిధ దేశాల నుండి ప్రతినిధుల పాత్రను పోషిస్తారు.వివిధ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు మరియు జాతీయ మరియు రాష్ట్ర స్థాయి విధానాలు మరియు వారికి కేటాయించిన దేశం యొక్క దృక్కోణాలతో పాటు వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు ఈరోజు దీనిని అకడమిక్ వ్యవహారాల డీన్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఎం. శ్రీలత, అసోసియేట్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ శ్రీ ఎం. నరసింహారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇది 2025 మార్చి 27 నుండి 29 వరకు సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్ మరియు ఆడిటోరియం కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని వివిధ వేదికలలో గొప్పగా అంతర్జాతీయ స్థాయి లో నిర్వహించబడుతుంది అని ప్రిన్సిపాల్ అన్నారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు గారు, కోశాధికారి పి.నారాయణరెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి.సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డిని,స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ కార్యనిర్వాహక అధ్యాపక బృందంను మరియు విద్యార్థి సమన్వయకర్తల బృందాన్ని మోడల్ యునైటెడ్ నేషన్స్ ప్రారంభోత్సవంను నిర్వహించినందుకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అతిథి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఐక్యత స్థిరమైన దౌత్యంపై లోతైన పరిశోధన చేసే పనిని విద్యార్థులకు అప్పగించారని అన్నారు.ఈ రకమైన పరిశోధన సాధారణ విద్యార్థి స్థాయిని దాటి వెళ్లి ఉన్నత స్థాయి తరగతుల కఠినతకు సిద్ధంగా ఉందని చూపిస్తుంది.ఈ ప్రారంభోత్సవం సందర్భంగా జనరల్ అసెంబ్లీ, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హెచ్ ఆర్ సిమరియు తెలంగాణ అసెంబ్లీతో సహా 3 కిట్స్ మన్ కమిటీలు ఉన్నాయని ఆయన హైలైట్ చేశారు.కమిటీలు ప్రతినిధులకు తమ పరిశోధనలను నాణ్యమైన విద్యా-శైలి రచనలోకి ఎలా అనువదించాలో చూపించాయి.



ప్రతి కమిటీలో, ప్రతినిధులు తమ సహచరులతో పాటు తీర్మానాలు లేదా ఆదేశాలను రూపొందించడం, స్థిరంగా మరియు వారి స్వంత రచనా శైలిపై బలమైన పట్టును పెంపొందించుకోవడం వంటి పనులను కూడా అప్పగించారు. పబ్లిక్ స్పీకింగ్ మన్ భూభాగంతో సహజంగా వస్తుంది మరియు నేటి మన్ కమిటీలో, విద్యార్థులు తమ పబ్లిక్ స్పీకింగ్ డిబేట్ సామర్థ్యాలను సాధన చేయడానికి మరియు మెరుగుపరచడానికి అనేక అవకాశాలను కలిగి ఉన్నారు.డీన్ విద్యార్థి వ్యవహారాల ప్రొఫెసర్ ఎం. శ్రీలత ప్రకారం, ఈ వేదిక ద్వారా,విద్యార్థులు ప్రసంగాలను రూపొందించడానికి వ్యూహాలను నేర్చుకుంటారు మరియు ప్రసంగ డెలివరీ యొక్క శైలీకృత అంశాలపై అంతర్దృష్టులను పొందుతారు, ఇది వారి ప్రత్యేకమైన స్వరంలో విశ్వాసాన్ని కలిగిస్తుంది.మన్ భాగస్వామ్యం ద్వారా ఇన్‌స్టిట్యూట్‌లోని విద్యార్థులు ప్రదర్శించాల్సిన కీలక పరిశోధన, రచన మరియు పబ్లిక్ స్పీకింగ్ నైపుణ్యాల సెట్‌లకు మించి, వారి మోడల్ యునైటెడ్ నేషన్స్ 7.%ా% ప్రయాణంలో వారి కీలకమైన వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఇది ఒక సంపూర్ణ వేదిక, వారికి తదుపరి కెరీర్ మార్గంలో మరియు వారి కళాశాల ఇంటర్వ్యూలలో అభివృద్ధి చెందడానికి మరియు వారి దరఖాస్తును రూపొందించడానికి, వారి విద్యా రెజ్యూమ్‌ను మెరుగుపరచడానికి ఇది ఒక లెగ్-అప్ ఇస్తుందిఈ సందర్భంగా లిటరరీ క్లబ్ ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ డబ్ల్యూ. గ్రేస్ శాంతి మాట్లాడుతూ వివిధ కళాశాలలు మరియు పాఠశాలల నుండి 200 మంది పాల్గొనేవారు పేర్లునమోదు చేసుకున్నారు హాజరయ్యారని హైలైట్ చేశారు.ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య" అని కూడా ఆమె నొక్కి చెప్పారు.కిట్స్ మన్ సమయంలో విద్యార్థి భాగస్వామిగా మీరు దౌత్యవేత్తలు,శాసనసభ్యులు మరియు ప్రతినిధుల పాత్రల్లోకి అడుగుపెడతారు,మీ ఆలోచనలు, విధానాలు మరియు చర్చలు వాస్తవ ప్రపంచ ప్రభావాన్ని సృష్టించే శక్తిని కలిగి ఉన్నాయని గుర్తుంచుకోండి. ఇది ప్రపంచ సమస్యల గురించి పాల్గొనేవారికి అవగాహన కల్పిస్తుంది మరియు సహకారం మరియు దౌత్యం ద్వారా శాంతి మరియు విద్యార్థుల ఐక్యరాజ్యసమితి పనిని ప్రోత్సహిస్తుంది.ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ డాక్టర్ ఎం. శ్రీలత, అసోసియేట్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ఎం. నరసింహారావు, డీన్‌లందరూ, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్, లిటరరీ క్లబ్%ఒ% అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఇన్ ఇంగ్లీష్ డాక్టర్ డబ్ల్యూ. గ్రేస్ శాంతి, డాక్టర్ డి. విద్యానాథ్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్,డాక్టర్ డి. ప్రభాకరా చారి, ఎం. కిరిల్ ప్రవర్ష్ మరియు బృందం, అన్ని డీన్‌లు, అన్ని అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు 260 మందికి పైగా విద్యార్థుల పార్టిసిపెంట్స్ చూరుకుగా పాల్గొని నిష్ణాతులు గా సమాయత్తం ఆయి నా రు

## నావికాదళ ఉద్యోగానికి ఎంపికైన మస్తీపురం పూర్వ విద్యార్థి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :మస్తిపురం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి డి అశోక్ కేంద్ర ప్రభుత్వ నావికాదళ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో గురువారం మస్తీపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటన్న ఉపాధ్యాయులు ఎస్ ప్రభాకర్, కే శ్రీనివాసులు, ఎం పాండు, కే రామన్ గౌడ్,ఎం నాగరాజ్ గ్రామ పెద్దలు బాల్రెడ్డి, మణి వర్ధన్ రెడ్డి,శివుడు, ముని, కురుమన్న,వెంకటన్న లు అశోకుని శాలువా పూలమాలతో సన్మానం చేసి అభినందించారు.

## గుడిబండ లో ప్రశాంతంగా ముగిసిన వేలం పాటు

గుడిబండ(జనం రిపోర్టర్) :మండల కేంద్రంలో బుధవారం పంచాయతీ కార్యాలయంలో ఈ వేలం పాటు సర్పంచ్ జీ బి కరుణాకర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ ఆధ్వర్యంలో వేలం పాటు నిర్వహించారు ఈ వేలం పాటు గ్రామపంచాయతీకి 71, 88,000. వేల ఆదాయం,పశువుల సంత 67 లక్షల 2 వేలు రూపాయలకు దిన్నేటి గ్రామానికి చెందిన మల్లేష్ అత్యధిక వేలం పాటు పాడి సొంతం చేసుకున్నాడు. కూరగాయల సంత 2,81,000 వేలు రూ పురుషోత్తం వేలం పాటు పాడి దక్కించుకున్నాడు.దినసరి బస్టాండ్ 2లక్షల 5వేల రూపాయలు స్థానిక నటరాజు వేలంపాటలో దక్కించుకున్నాడు వేలంపాటలో డిపాజిట్ దారులు తెదేపా నాయకులు వైకాపా నాయకులు పాల్గొని ప్రశాంతంగా వేలం పాటు దక్కించుకున్నారు.

## మంత్రులకు ,ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :దేవాదుల పంపు హౌస్ మోటార్స్ ను ప్రారంభించే కార్యక్రమానికి విచ్చేసిన నీటిపారుదల పౌరసరఫరాల శాఖల మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ



మరియు గృహ నిర్మాణాల శాఖల ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గారి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు,మామిడాల యశస్విని రెడ్డిని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సాధికార సారతులను దిశా నిర్దేశం చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి



గుడిబండ జనం రిపోర్టర్:జమ్మల బండ గ్రామపంచాయతీలో పరిధిలో డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పాల్గొని పార్టీ బలోపేత చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు అనంతరం నాయకులతో ముమైకమై మాట్లాడుతూ ప్రతి బూత్లో కె ఎస్ ఎస్ కుటుంబ సాధికార సారతూలను నియమించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి గ తెలియజేశారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనాథ్,మాజీ ఎంపిటిసి వెంకటేష్,శివన్న బొంగప్ప,మూర్తి,యూనిట్ బూత్ ఇన్చార్జులు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల డీలర్లు, నాగరాజు,ఫీల్డ్ అసిస్టెంట్లు తిమ్మారెడ్డి, రమేష్, తెదేపా యువనాయకులు రవి,ఇ.ఎస్ మంజునాథ్,హరీష్,రామాయనహట్టి,తిప్పేస్వామి,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై విచారణ జరిపించాలని అమరచింతలో క్రైస్తవుల ర్యాలీ



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 27 జనం రిపోర్టర్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని అమరచింత పట్టణంలో క్రైస్తవులు గురువారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. పట్టణంలోని పలు వీధుల గుండా క్రైస్తవులు ప్రవీణ్ పగడాల మృతికి నివాళులర్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాస్టర్ హ్యాపీ పాల్ కెవిపిఎస్ నాయకులు అజయ్ శ్యాంసుందర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాస్టర్ ప్రవీణ్ పగడాలది ముమ్మాటికి హత్య అని ఆరోపించారు. హత్య చేసి యాక్సిడెంట్ గా నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పాస్టర్ మృతి పై ఎన్నో అనుమానాలు ఉన్నాయని ఇది ముమ్మాటికి హత్య అని దీనిపై సమగ్ర న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు అమరచింత ఎం బి కర్మెల్ చర్చ్ సంఘ సభ్యులు తో పాటు క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శంకర్ పల్లి పట్టణంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో వెంకయ్య గౌడ్.........



రంగారెడ్డి జిల్లా జనం న్యూస్ ప్రతినిధిజనం రిపోర్టర్:శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు నిర్భయంగా, ప్రశాంత వాతావరణంలో రాయాలని సూచించారు. విద్యార్థుల భోజనశాల, వంటగదిని పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మధురవాణి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జూరాలలో పోలీసు అవుట్ పోస్టు ఏర్పాటుకు స్థల పరిశీలన



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 27జనం రిపోర్టర్:అమరచింత మండలంలోని నందిమల్ల గ్రామ శివారులో ఉన్న జూరాల ప్రాజెక్టుపై పోలీసు అవుట్ పోస్టు ఏర్పాటు కోసం గురువారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ స్థల పరిశీలన చేశారు. ప్రాజెక్టు మీద అవుట్ పోస్ట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించేందుకు స్థానిక సీఐ శివకుమార్ ఎస్సై సురేష్ లతో కలిసి ఆయన ప్రాజెక్టు పరిసరాల వద్ద పోలీస్ అవుట్ పోస్టు కోసం స్థలాన్ని పరిశీలించారు. త్వరలో ఇక్కడ పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేరినట్లు ఎస్పీ తెలిపారు.

## తెదేపా నాయకుడు శివప్ప కుటుంబాన్ని పరామర్శించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి



గుడిబండ జనం రిపోర్టర్: మండలంలోని కదుపులయ్య పాళ్యం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు విషయం తెలుసుకున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి వారి గ్రామంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు శివప్ప లేని లోటు చాలా బాధాకరం పార్టీ కి చాలా సేవ చేశాడు ఆయన లేని జీవించలేకపోతున్నాను మీకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు పి.పి రవి,మూర్తి జవనదుకు రంగ,ఫీల్డ్ అసిస్టెంట్లు తిమ్మారెడ్డి,రమేష్ గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు

## అత్యంత పవిత్రమైన రంజాన్ నెలలో "షబ్బే ఖదర్ కి రాత్ ను " ఘనంగా జరుపుకున్న ముస్లిం మత పెద్దలు...



రేపల్లె ,జనం రిపోర్టర్: పట్టణంలోనెలకొన్న 27 రోజులు ఖురాన్ పఠనం పూర్తయిన సందర్భంగా "పెద్ద జామియా మసీద్, చిన్న జామియా మసీద్ మర్కస్ మసీద్ , అబూబకర్ మసీద్ మరియు మండలంలోని బేతపూడి నియోజకవర్గంలోని అన్ని మసీదులలో పవిత్రమైన రంజాన్ నెలలో షబ్బే ఖదర్ రాత్ ను దీపాలంకరణతో మజ్జీద్ ను అలంకరించి ఘనంగా ప్రార్థనలు జరపడం జరిగింది.ఇందులో భాగంగా ఈ సృష్టిలో పుట్టిన ప్రతి ముస్లిం రాత్రంతా అల్లా మార్గంలో నమాజ్ చదువుతూ దైవ మార్గంలో నడవాలని మత పెద్దలు తెలియజేశారు .అనంతరం అందరికీ బూంది మిఠాయిలు పంచి రంజాన్ మాసంలో కాకుండా ప్రతిరోజు ఐదు పూటల నమాజ్ చదివి దైవ అనుగ్రహం పొందాలని మత పెద్దలు తెలియజేశారు.

## ఏప్రిల్ 2 న ప్రజా చైతన్య యాత్ర ప్రతి గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్



కరీంనగర్,జనం రిపోర్టర్:కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కార్యలయంలో, ... "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమాన్ని పురస్కరించుకొని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో...కొత్తపల్లి మండల,టౌన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా... పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. "కేంద్రా హెూం శాఖా హెూదాలో అమిత్ షా అంబేద్కర్ ని అవమానపరిచేలా చేసిన వాఖ్యలకు నిరసనగా.. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఏప్రిల్ 2వ తేదీ నుండి 10 వ తేదీ వరకు "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ప్రజా చైతన్య యాత్ర చేపట్టాలని,అట్టి కార్యక్రమంలో.. ప్రతీ కార్యకర్త పాల్గొని ప్రతి గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన,చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో... బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి,కొత్తపల్లి మండల అధ్యక్షులు బుర్ర బాబు గౌడ్, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాం రెడ్డి రాం రెడ్డి, కసాన్ సెల్ మండల అధ్యక్షులు, కొత్తపల్లి మండల గ్రామాల అధ్యక్షులు, కొత్తపల్లి డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియార్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిర్వాసితుల తరపున ముఖ్య మంత్రికి వినతి పత్రం అందించిన తెలుగు దేశం మండల ప్రెసిడెంట్



వేలేరుపాడు :మార్చి 27 వేలేరుపాడు :జనం రిపోర్టర్ :ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గురువారం పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు వస్తున్న నేపథ్యంలో వేలేరుపాడు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు, అశోక్ ఆధ్వర్యంలో మండల నాయకులు మరియు ప్రజలు పోలవరం ప్రాజెక్ట్ వద్దకు తరలి వెళ్లడం జరిగింది, ఈ యొక్క సందర్భంగా ముఖ్యమంత్రి ని కలిసి వేలేరుపాడు మండలంలో నిర్వాసితులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల గురించి వివరించి వినతి పత్రం అందచేశారు, మండల ప్రజలు ముఖ్యంగా స్థానికంగా ఉన్నవారిని స్థానికేతరులుగా గుర్తించి అధికారులు వారికి వచ్చే ప్యాకెజిని ఇష్టానుసారం గత ప్రభుత్వంలో తీసివేశారని గుర్తు చేశారు, పొట్ట కూటికోసం పనులకు బయట ప్రాంతాలకు వెళ్తే వారిని స్థానికేతరులని ముద్ర వేశారని అన్నారు, భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హేచ్చరికకే చాలా మటుకు భూములు నీట మునిగిపోతాయని, అటువంటి భూములకు ఇంకా పరిహారం అందలేదని, అటువంటి భూములకు సర్వే చేసి త్వరగా పరిహారం అందచేయాలన్నారు, ఆ భూములు కనీసం మండల వ్యాప్తంగా వంద ఎకరాలవరకు ఉండొచ్చని వినతి పత్రంలో పేర్కొన్నారు, ఇటీవలి వచ్చిన పెదవాగు ప్రాజెక్ట్ ముంపు వలన కమ్మరిగూడెం, ఒంటిబండ, ఉటగుంపు, మేడేపల్లి, కోయమాదారం మొదలయినా గ్రామాలకు పరిహారం ఇంకా అందలేదని దానిని త్వరిత గతిన పూర్తి చేసి వారికి న్యాయం చేయాలనీ అన్నారు, అదే విధంగా ఆయొక్క గ్రామాల పంట భూములు ఇసుక మేట వేసి బాగా నష్టం జరిగిందని కానీ ఇంకా పరిహారం అందలేదని ముఖ్యమంత్రికి గుర్తు చేశారన్నారు, మరియు కట్ ఆఫ్ డేట్ తో సంబంధం లేకుండా పోలవరం నిర్వాసితులను తరలించే నాటికే పద్దెనిమిది సంవత్సరాల వారికి పరిహారం అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు కోటిపల్లి, ముత్యాలరావు, టీడీపీ సీనియర్ నాయకులు, కరుటూరి, కృష్ణ, కొమ్మన, వెంకటేశ్వర్లు, మాజీ జెడ్ పీ టీ సీ సభ్యులు శాఖమూరి,సంజీవులు, సలీమ్, వెంకన్న, కట్టం, రాంబాబు మొదలైన వారు ఉన్నారు

## అద్విక పాప పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం



పొదిలి జనం రిపోర్టర్:అమెరికాలో నివసిస్తున్న మద్దాలి శరత్ బాబు హరి హరిత దంపతులు తమ ఏకైక కుమార్తె అద్విక పాప పుట్టినరోజును ఓ ప్రత్యేకమైన రీతిలో జరిపారు. సామాజిక బాధ్యతగా, నిరుపేదలకు సహాయం చేయాలనే మంచి సంకల్పంతో, నలుగురు నిరుపేదలకు భోజనం అందించడం అనే మంచి కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సేవా కార్యక్రమంలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరియు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి సభ్యులకు భోజనం అందజేయడం జరిగింది. భోజన పంపిణీ పొదిలి కాలేజీ పతి నగర్ ప్రాంతంలో, అలాగే పొదిలి రాజీవ్ నగర్ కాలనీలోని నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వృద్ధాశ్రమంలో నిర్వహించారు.సేవా కార్యక్రమానికి విశేష స్పందనఈ సేవా కార్యక్రమం లోకానికి స్ఫూర్తిదాయకంగా మారింది. మద్దాలి దంపతుల ఈ నిర్ణయం సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహంగా నిలుస్తోంది. అవసరమైన వారికి చేయూతనందించాలనే లక్ష్యంతో, భోజన పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు ఆంజనేయులు బ్రహ్మారెడ్డి రాధా శ్రీను తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అజ్మల్ కరిమ్ లాలా బాబు పుట్టినరోజు సేవా కార్యక్రమం



మార్చి 27 పొదిలి జనం రిపోర్టర్:పొదిలి: సేవే జీవితం అనే ఉద్దేశంతో నడుస్తున్న దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరోసారి తన మానవతా ధృక్పథాన్ని చాటుకుంది. ఈరోజు, అజ్మల్ కరిమ్ లాలా బాబు పుట్టినరోజును ప్రత్యేకంగా నిరుపేదలు, దివ్యాంగుల మధ్య జరుపుకోవాలని ఆయన కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు.స్వీట్స్ పంపిణీ అన్నదానంఈ సందర్భంగా అజ్మల్ కరిమ్ లాలా బాబు తండ్రి కరిమూన్ గారు, సాధారణంగా జరిగే వేడుకల కన్నా, పుట్టినరోజును పేదల మధ్య సేవా కార్యక్రమంగా నిర్వహించాలని సంకల్పించారు. ఫౌండేషన్ సహకారంతో, పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి వృద్ధాశ్రమంలో స్వీట్స్ పంపిణీ చేయడంతో పాటు, పేదలకు మరియు దివ్యాంగులకు కడుపునిండా భోజనం అందించారు.

## త్రాగునీటి బోరు కు అమర్చిన సెక్షన్ పైపులు వైరు స్టార్టర్ పెట్టె ధ్వంసం చేసిన దండ గులు పరిశీలించిన ఆకుల విజయకుమార్, బాబు,



జనం రిపోర్టర్:నార్పల మండలం పులసలనూతల గ్రామంలో తాగునీటి బోర్లకు అమర్చిన సెక్షన్ పైపులు కేబుల్ వైర్లు స్టార్టర్లు దుండగులు ధ్వంసం చేయడంతో సంబంధిత అధికారులతో వెళ్లి పరిశీలించిన నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు అలాగే అక్కడ శాశ్వత తాగునీటి పరిష్కారం కొరకు నూతన పైపులైన్ వేయుట కోసం మార్గాన్ని పరిశీలిస్తున్న ఆకుల బాబు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగావతి నార్పల మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యామల ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ జనార్ధన్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి గార్డెన్లో నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి హాజరైన నవాబుపేట మండల అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఆనందం..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మార్చి 27 (జనం రిపోర్టర్) నవాబుపేట మండల పరిధిలోని పులుమామిడి గ్రామానికి చెందిన ఊరెళ్ళా సునీత రాములు నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా. వారి ఆత్మ బంధువులు మిత్రులు సోదరులు ఊరెళ్ళా కుటుంబ చిన్నారులు అయినటువంటి. పులుమామిడి గ్రామానికి చెందిన ఊరెళ్ళా సునీత రాములు వారి చిన్నారులు అయినటువంటి...ఒక్షిత, రేవంత్ లను నవాబుపేట మండల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు వారు మాట్లాడుతూ సందర్భంగా. చిన్నారుల తల్లిదండ్రులు ఊరెళ్ళా రాములు సునీత ఆత్మ బంధువులు అమ్మానాన్నలు తోబుట్టు చెల్లెలు కుటుంబ సభ్యులు అంగరంగ వైభవంగా ఈరోజు నవాబుపేట మండల కేంద్రంలో శ్రీ సాయి గార్డెన్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులను ఆశీర్వదించారు వారు మాట్లాడుతూఘనంగా నిర్వహిస్తూ వారి కుటుంబ సభ్యులు ఆత్మ బంధువులు అందరూ పాల్గొని యొక్క చిన్నారులను ఆశీర్వదించారు. వారితో పాటు మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆనందం, మండల ఉపాధ్యక్షుడు బేగరి శివరాజ్, మండల యువజన సంఘంకోశాధికారి నింగి జానీ, గేట్ వనంపల్లి మాజీ సర్పంచి రత్నం, జిల్లా సీనియర్ జర్నలిస్టు చంద్రశేఖర్, బేగరి శ్యామ్, మీనెపల్లి గ్రామానికి చెందిన కావలి అంజయ్య, కావలి రత్నం, తిమ్మారెడ్డిపల్లి. నర్సింలు, ఎన్ లక్ష్మణ్, ముబారక్పూర్ జామ చంద్రం, దాతాపురం చంద్రం, బక్కని నర్సిం, పుల్మామిడి ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్రయ్య,







# నిర్వాసితులను ఆదుకోండి: కుక్కునూరు కూటమి నాయకులు

కుక్కునూరు జనం రిపోర్టర్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం పర్యటన సందర్భంగా కుకునూరు మండలం నుండి పెద్దఎత్తున నిర్వాసితులు కూటమి నాయకుల ఆధ్వర్యంలో పోలవరం బయలుదేరారు, ఈయొక్క సందర్భంగా ముఖ్యమంత్రి ని కలిసిన టీడీపీ మండల అధ్యక్షులు, జనసేన మండల అధ్యక్షులు పోలవరం వల్లన కుకునూరు మండల ప్రజలు తీవ్రంగా నష్ట పోతున్నారని, గత ప్రభుత్వంలో అధికారులు అత్యుస్తాహం ప్రదర్శించి స్థానికులను కూడా స్థానికేతరులుగా చూపించి వారిని పరిహారానికి దూరం చేశారని, కట్ ఆఫ్ డేట్ తో సంబంధం లేకుండా తరలించేనాటికే పద్దెనిమిదిసంవత్సరాలు నిండిన వారికి పరిహారం అందచేయాలనీ ముఖ్య మంత్రికి ఇచ్చిన వినతి పత్రము లో కోరడమైనదన్నారు,మరియు కుక్కునూరు మండల వ్యాప్తంగా ఇంకా సర్వే కానీ పొలాలు చాలా ఉన్నాయని ముఖ్యమంత్రి కి విన్నవించారు, సుమారు వంద ఎకరాల వరకు మిగులు భూములు ఉన్నాయని వాటికి త్వరగా సర్వే పూర్తి చేసి పరిహారం అందచేయాలనీ కోరారు, ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమం లో కుక్కునూరు జనసేన నాయకులు మంత్రి, గోపాల కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే కని విని ఎరుగని రీతిలో నిర్వాసితులకు పరిహారం అందచేసిందన్నారు, గత వైసీపీ ప్రభుత్వం నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు, ఈయొక్క కార్యక్రమం తెలుగుదేశం మండల అధ్యక్షులు ములిశెట్టి, నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు యుగంధర్, వెంకన్నబాబు, టీడీపీ సీనియర్ నాయకులు, పిచ్చుక రాజు కార్యకర్తలు, ప్రజలు మొదలైన వారు పాల్గొన్నారు,

# నేడు నుంచి శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు.. ముస్తాబైన మల్లన్న క్షేత్రం..



ఉగాది మహోత్సవాలకు శ్రీశైల క్షేత్రం ముస్తాబైంది. ఈ నెల 27 నుంచి 31 వరకు ఐదురోజుల పాటు ఉత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఉత్సవాల్లో జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జున స్వామివార్లకు విశేషార్చనలు నిర్వహించనున్నారు. మహాశక్తి స్వరూపిణి అయిన భ్రమరాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు వాహనసేవలు జరుగనున్నాయి. శ్రీశైలం : ఉగాది మహోత్సవాలకు శ్రీశైల క్షేత్రం ముస్తాబైంది. ఈ నెల 27 నుంచి 31 వరకు ఐదురోజుల పాటు ఉత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఉత్సవాల్లో జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జున స్వామివార్లకు విశేషార్చనలు నిర్వహించనున్నారు. మహాశక్తి స్వరూపిణి అయిన భ్రమరాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు వాహనసేవలు జరుగనున్నాయి. ఉత్సవాల్లో తొలిరోజైన గురువారం భ్రమరాంబ అమ్మవారు మహాలక్ష్మీ అలంకారంలో భక్తులను అనుగ్రహిస్తారు. సాయంత్రం భృంగి వాహనంపై ఆదిదంపతులు విహరించనున్నారు.28న అమ్మవారు మహాదుర్గ అలంకారణలో దర్శనం ఇవ్వనుండగా.. కైలాస వాహన సేవ జరుగనున్నది. 29న అమ్మవారు చదువుల తల్లీ సరస్వతీదేవిగా కనిపించనున్నది. అదే రోజున ప్రభోత్సవం, నందివాహన సేవతో పాటు వీరాచార విన్యాసాలు, అగ్నిగుండ ప్రవేశాలు జరుగనున్నాయి. ఉగాది పర్వదినమైన 30వ తేదీ రోజున భ్రమరాంబాదేవి రాజరాజేశ్వరిగా అనుగ్రహించనున్నది. ఆలయంలో ఉదయం విశ్వాసునామ సంవత్సరం ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం ఉంటుంది. అదే రోజున సాయంత్రం సమయంలో రథోత్సవం జరుగుతుంది. 30న అమ్మవారు భ్రమరాంబాదేవి నిజ ప్రదర్శనం ఉండనుండగా.. పూర్ణాహుతి, అశ్వవాహన సేవతో ఉత్సవాలు ముగుస్తాయి.ఉత్సవాల్లో తొలిరోజైన గురువారం యాగశాల ప్రవేశంతో ఉగాది ఉత్సవాలు మొదలవుతాయి. ఉదయం 9 గంటల నుంచి శివ సంకల్పం, గణపతిపూ, కంకణధారణ, చండీశ్వరపూజ, రుత్విగ్వరణం, దీక్షాకంకణధారణ, స్వస్తి పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, మండపారాధన, పంచారణార్చన, కలశార్చన, జపానుష్టాలు తదితర కార్యక్రమాలు జరుగుతాయి. ఇక సాయంత్రం సాయంకాలార్చనలు, చండీశ్వరపూజ, మండపారాధన, అంకురార్పణ, అగ్నిప్రతిష్ట, నిత్యహవనాలు జరుగుతాయి. భ్రమరాంబ అమ్మవారికి విశేష కుంకుమార్చనలు, నవావరణార్చన, చండీహెూమం నిర్వహిస్తారు. రాత్రి 8 గంటలకు స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం జరుగుతుంది. ఆ తర్వాత ఏకాంత సేవ ఉంటుంది. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. రకరకాల పూజలతో తీర్చిద్దిద్దారు.

